ప్రజాశక్తి

శనివారం 4 నవంబర్ 2023 | 8 పేజీలు | ప్రకాశం | బాపట్ల

పాదయాత్రను ప్రారంభిస్తున్న సిపిఎం జిల్లా కార్యదర్శి గంగయ్య

పారిశ్రామిక అభివృద్ధి కోరుతూ..

సిపిఎం పాదయాత్ర ప్రారంభం

- పట్టణంలో మౌళిక వసతులు మెరుగుపర్చాలి
- ఇసుక అక్రమ తవ్వకాలను నియంత్రించాలి
- అడ్డూఅదుపు లేని పన్నులు రద్దు చేయాలి
- సిపిఎం జిల్లా కార్యదర్శి సిహెచ్ గంగయ్య

ప్రజాశక్తి-చీరాల

చీరాల పట్టణంలో రోడ్లు, డ్రైనేజీ, పారిశుధ్యం వంటి మౌలిక వసతులను మెరుగుపర్చాలని సిపిఎం జిల్లా కార్యదర్శి సిహెచ్.గంగయ్య కోరారు. చీరాల ప్రాంతంలో ఉపాధి అవకాశాలు పెంచే విధంగా పారిశ్రామిక అభివృద్ధి చేయాలని డిమాండ్ చేశారు. స్థానిక స్వర్ణగేటు సెంటర్ నుండి సిపిఎం పట్టణ పాదయాత్రను ఆయన జెండా ఊపి.. ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. సిపిఎం ప్రజాసమస్యలే అజెండాగా ప్రజారక్షణభేరి పేరుతో రాష్ట్రవ్యాప్తంగా బస్సు యాత్రలు చేస్తున్నట్లు చెప్పారు. ఈ నెల 8న బస్సు యాత్ర చీరాల పట్టణానికి వస్తుందని తెలిపారు. ఈనెల 15న విజయవాడలో భారీ బహిరంగ సభ నిర్వహిస్తున్నట్లు చెప్పారు.

ఆటోనగర్‌లో స్థలాలు కేటాయించి చిన్నతరహా పరిశ్రమలను ప్రోత్సహించడం ద్వారా ఈ ప్రాంతంలో ఉపాధి అవకాశాలు పెంచవచ్చని గంగయ్య అన్నారు. పట్టణంలో అర్హులైన పేదలందరికీ ఇళ్లస్థలాలు ఇవ్వాలని కోరారు. మున్సిపాలిటీలో విధిస్తున్న చెత్త పన్ను, యూజర్ ఛార్జీలు రద్దు చేయాలని కోరారు. చీరాల ప్రాంతంలో పండ్ల ప్రాసెసింగ్ ఫ్యాక్టరీని ప్రారంభించాలని కోరారు. సముద్ర తీర ప్రాంతాన్ని పర్యాటక కేంద్రంగా అభివద్ధి చేయాలని, బీచ్‌ను ఆధునీకరించి పార్కులు నిర్మించాలన్నారు. వాడరేవులో అనేక సంవత్సరాల నుండి కలగా మిగిలిన మినీ హార్బర్ నిర్మాణం చేపట్టాలని కోరారు. చీరాల పరిసర గ్రామాల్లో ఇసుక అక్రమ వ్యాపారాన్ని అరికట్టాలని డిమాండ్ చేశారు. అసుక అక్రమార్కులపై తక్షణమే చర్యలు తీసుకోవాలని అన్నారు. చేనేత ఉత్పత్తుల నిల్వలను ప్రభుత్వం తక్షణం కొనుగోలు చేయాలని కోరారు. చేనేత వృత్తి రక్షణకు గతంలో ఉన్న ▶ 2లో

నకిలీ స్టాంపులు, ఫోర్జరీ పత్రాలపై

అన్ని కోణాల్లో దర్యాప్తు

- నిందితులు ఎంతటి వారైనా వదిలిపెట్టం..
- 572 డాక్యుమెంట్లు సీజ్..
- 38 మంది నిందితులు అరెస్టు..
- వాస్తవ యజమానులకు న్యాయం చేస్తాం..
- కలెక్టర్ దినేష్‌కుమార్ వెల్లడి

మాట్లాడుతున్న కలెక్టర్ దినేష్‌కుమార్

ప్రజాశక్తి-ఒంగోలు కలెక్టరేట్

జిల్లాలో నకిలీ రబ్బర్ స్టాంపులు, ఫోర్జరీ పత్రాలతో భూములు, స్థలాలు, పొలాలు ఆక్రమించిన కేసులలో అన్ని కోణాలలో సమగ్ర దర్యాప్తు చేస్తున్నట్లు కలెక్టర్ ఏఎస్. దినేష్ కుమార్ తెలిపారు. ఒంగోలు ప్రకాశం భవనం లోని మినీ హాలులో శుక్రవారం ఆయన జిల్లా ఎస్‌పి మలికగర్గ్, సంయుక్త కలెక్టర్ కె.శ్రీనివాసులుతో కలిసి ఆయన పాత్రికేయుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలోని ఒంగోలు, మార్కాపురం, కనిగిరి ప్రాంతాలలో వెలుగుచూసిన నకిలీ రబ్బర్ స్టాంపులు, ఫోర్జరీ పత్రాలతో భూములను ఆక్రమించటం, వాస్తవ యజమానులను బెదిరించటం వంటి నమోదైన కేసులలో స్పెషల్ ఇన్విస్టిగేషన్ టీమ్ వేగవంతంగా దర్యాప్తు చేస్తుందన్నారు. ఒంగోలు, లాయర్‌పేటలో పూర్ణచంద్రరావు అనే వ్యక్తి ఇంట్లో వివిధ డాక్యుమెంట్లు, ఖాళీ మీసేవ పత్రాలు, ఖాళీ గ్రామ, వార్డు సచివాలయాల సర్టిఫికెట్లు, డెత్ సర్టిఫికెట్లు, ఫోర్జరీ సంతకాలతో కూడిన రబ్బర్ స్టాంపులు, 123 డాక్యుమెంట్లను స్వాధీనం చేసుకొని సీజ్ చేశామన్నారు. ఈ కేసుల దర్యాప్తు కోసం రెండు సిట్‌లను ఏర్పాటు చేశామని, జెసి ఆధ్వర్యంలో ఒకటి, ఏఎస్‌పి ఆధ్వర్యంలో మరొక సిట్ బృందం దర్యాప్తు చేస్తోందన్నారు. ప్రస్తుతం 572 నకిలీ, ఫోర్జరీ పత్రాలను స్వాధీనం చేసుకున్నామని, వీటిలో 72 డాక్యుమెంట్లు నకిలీవని తేలిందన్నారు. ఆయా కేసులలో మొత్తం 78 మంది నిందితులను గుర్తించామని, ఇప్పటికే 38 మందిని అరెస్టు చేశామని, మిగిలిన 40 మంది ఆచూకీ కోసం ప్రత్యేక బృందాలు గాలిస్తున్నాయన్నారు. మార్కాపురం, కనిగిరి ప్రాంతాలలో భూఆక్రమణలపై ఆర్డీవో, సబ్‌కలెక్టర్ ఆధ్వర్యంలో సబ్ సిట్ ఏర్పాటు చేశామన్నారు. మార్కాపురంలో 3, కనిగిరిలో 1, యర్రగొండపాలెంలో ఒక కేసు నమోదయ్యాయన్నారు. భూ ఆక్రమణ కేసులలో నిందితులు 20-30 ఏళ్ళ నుంచి ఖాళీగా ఉన్న స్థలాలు, పొలాలను గుర్తించి రిజిస్ట్రేషన్ శాఖ ద్వారా ఈసిలు, అడంగల్ తీసుకుంటున్నట్లు దర్యాప్తులో ▶ 2లో

శింగరాయకొండలోనూ

నకిలీ డాక్యుమెంట్ల రచ్చ

- 'రియల్' వివాదం నేపథ్యంలో వ్యక్తి కిడ్నాప్
- రూ.78 లక్షల తీసుకొని దొంగ పత్రాలతో బురిడీ
- మోసం చేశావంటూ డబ్బులు తీసుకొన్న వ్యక్తిపై బాధితుల బంధువుల దాడి
- పోలీస్‌స్టేషన్లో పరస్పరం ఫిర్యాదులు

3లో ▲

చనిపోయినా.. ఓటు పోదా.?

- ఓటరు జాబితాలో మృతుల పేర్లు..
- డబుల్, బోగస్ ఓట్లపై చర్యలు శూన్యం
- ఎన్నికల సంఘం ఆదేశాలు బేఖాతరు..



చనిపోయిన మాజీ కౌన్సిలర్ గోవిందమ్మకు ఉన్న ఓటు

ప్రజాశక్తి-మార్కాపురం రూరల్

మరణించి ఏళ్లు గడుస్తున్నా ఓటరు జాబితా నుంచి పేర్లు తొలగించలేదు. డబుల్ ఎంట్రీలు, ఇతర ప్రాంతాలకు శాశ్వతంగా వెళ్లిన వారి ఓట్లు కొనసాగించారు. ఇవన్నీ తాజా ఓటరు ముసాయిదా జాబితాలో వెలుగు చూస్తున్నాయి. ఓటరు జాబితాలో తప్పులకు అస్కారం ఇవ్వవద్దని ఎన్నికల సంఘం పదేపదే చెబుతున్నా అధికారులు ఏ మాత్రం పట్టించుకోలేదన్న విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. ఎన్నికల సంఘం ఆదేశాలతో చేపట్టిన ఇంటింటి సర్వే ఏమాత్రం ఫలితాన్ని ఇవ్వలేదని ముసాయిదా జాబితాను పరిశీలిస్తే అవగతమవుతోంది. ఈ ఏడాది జూలై 21 నుంచి ఆగష్టు 21 వరకు ఓటరు జాబితా సవరణకు బీఎల్వోల ద్వారా ఇంటింటి సర్వే నిర్వహించారు. ఇందుకు బూత్‌స్థాయి అధికారులకు ప్రత్యేక శిక్షణ అందించినట్లు అప్పట్లో పేర్కొన్నారు. జాబితాలో డబుల్ ఎంట్రీలు, నకిలీ, మృతుల ఓట్లను గుర్తించి తొలగించాలని ఎన్నికల సంఘం ఆదేశించింది. ఒకే డోర్ నెంబరులో పదుల సంఖ్యలో ఓట్లు ఉంటే పరిశీలించి సరిచేయాలని పేర్కొంది. ఇంటింటి సర్వే పర్యవేక్షణకు గానూ ప్రతి నియోజకవర్గానికీ ప్రత్యేక అధికారులను నియమించారు. మార్కాపురం నియోజకవర్గాల పరిధిలో మార్కాపురం, తర్లుపాడు, కొనకొనమిట్ల, పొదిలి మండలాల తహాశీల్దార్లు పరస్పర సహకారం తీసుకున్నారు. మార్కాపురం ఉప కలెక్టర్ మాధవన్ క్షేత్రస్థాయిలో పర్యటించి ప్రక్రియను పరిశీలించారు. ఇంత చేసినా తప్పులు అలాగే ఉండిపోయాయి.

రెండు చోట్లా..

మార్కాపురం నియోజకవర్గం పరిధిలోని మార్కాపురం పట్టణ పరిధిలోని 38వ పోలింగ్ కేంద్రానికి సంబంధించిన ఓటరు జాబితాలో వరుస సంఖ్య 22లో లాడిల సల్మాన్ అహ్మద్ షేక్ పేరుతో రెండు ఓట్లు ఉన్నాయి. పక్కపక్కనే డబుల్ ఓటు ఉన్నా తొలగించలేదు. అదే విధంగా 37 పోలింగ్ కేంద్రానికి సంబంధించి వరుస సంఖ్య 481లో ఉన్న పఠాన్ అయూబ్ ఖాన్ పేరుతో ▶ 2లో





పక్కపక్కనే డబుల్ ఎంట్రీ ఉన్న ఓట్లు

7న జిల్లాకు బస్సు యాత్ర

- ప్రజారక్షణభేరీ పేరుతో సిపిఎం ఆధ్వర్యంలో ఉద్యమం
- జిల్లా సమస్యలపై పోరాటం

ప్రజాశక్తి-ఒంగోలు బ్యూరో

ప్రజాసమస్యలూ.. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల విధానాలపై సిపిఎం పోరును ఉధృతం చేసింది. రాష్ట్రంలో ప్రజారక్షణభేరి పేరుతో ఉద్యమం చేపట్టింది. కేంద్రంలో పాలన సాగిస్తున్న బిజెపి వల్ల రాష్ట్రానికి జరిగిన అన్యాయం.. అందుకు వంతపాడుతోన్న వైసిపి ప్రభుత్వ విధానాలను జనంలోకి తీసుకు పోతోంది. పోర్టులు, ఎయిర్‌పోర్టులు, విశాఖ ఉక్కు ఇలా అన్ని ప్రభుత్వ రంగ సంస్థలను ప్రైవేటు వ్యక్తులకు ధారాదత్తం చేస్తుంటే వైసిపి ప్రభుత్వం కూడా తలూపడాన్ని సిపిఎం తీవ్రంగా ఖండిస్తోంది. ఈ ఆందోళనలో భాగంగా మూడు ప్రాంతాల నుంచి బస్సు యాత్రలు మొదలయ్యాయి. రాయలసీమ జిల్లా నుంచి ప్రారంభమైన బస్సుయాత్ర ఈ నెల 7వ తేదీ ఉమ్మడి ప్రకాశం జిల్లాలోకి ప్రవేశిస్తోంది. నెల్లూరు జిల్లా నుంచి కందుకూరు, కొండపి, సంతనూతలపాడు, ఒంగోలు, అద్దంకి నియోజకవర్గాల నుంచి పల్నాడు జిల్లాలోకి ప్రవేశించనుంది. జిల్లాల్లో బస్సుయాత్రకు సిపిఎం అన్ని ఏర్పాట్లు చేస్తోంది. మాజీ ఎమ్మెల్యే ఎం.ఎ.గఫూర్ నేతృత్వంలో రాయలసీమ జిల్లాల నుంచి ఈ బస్సుయాత్ర మొదలైంది. ఈ బస్సుయాత్ర రాక నేపథ్యంలో జిల్లాలో అనేక సమస్యలను, పెండింగు ప్రాజెక్టులు, ఫ్లోరైడ్ వంటి దీర్ఘకాలిక సమస్యలు, రాష్ట్ర విభజన సందర్భంగా కేంద్రం ఇచ్చిన హామీలు, అభివృద్ధి ప్రాజెక్టులు, పరిశ్రమలు, ఉపాధి వంటి అంశాలను ప్రధాన డిమాండ్లుగా ప్రభుత్వం ముందుంచారు. వీటి పరిష్కారం కోసం ఇప్పటికే పలు రూపాల్లో ఆందోళనలు చేపట్టింది. ఇటీవలే జిల్లా సమగ్రాభివృద్ధి కోరుతూ సిపిఎం జిల్లా నాయకత్వం పాదయాత్ర చేపట్టిన సంగతి తెలిసిందే. ఆ పాదయాత్రలో జిల్లాను వెనుకబడిన జిల్లాగా గుర్తించాలని, రూ.10 వేల కోట్లు ప్యాకేజీ ప్రకటించాలని, వెలుగొండ ప్రాజెక్టు పూర్తి చేయడం, దొనకొండ, కనిగిరి వద్ద పరిశ్రమల కేంద్రాలు, ▶ 6లో

అన్ని కోణాల్లో దర్యాప్తు

(మొదటిపేజీ తరువాయి)

తెలిందన్నారు. లీగల్ హయ్యర్, జిపిఏ, రిజిస్ట్రేషన్ చేస్తున్నారని, ప్రైవేట్ భూములకు డికె పట్టాలు సృష్టించి ఆక్రమించుకోవాలని చూస్తున్నారన్నారు. ఫోర్జరీ డాక్యుమెంట్ల ద్వారా బ్యాంకుల ద్వారా రుణాలు పొందేందుకు ప్రయత్నించారని, ఇటువంటి వారిపై క్రిమినల్ చర్యలు తీసుకుంటామన్నారు. ఒంగోలు ఎమ్మెల్యే బాలినేని శ్రీనివాసరెడ్డి ఆరోపించిన విధంగా ఈ కేసులలో నిందితులు ఎంతటి వారైనా వదిలిపెట్టేది లేదన్నారు. ఆయా కేసుల దర్యాప్తును పారదర్శకంగా, అన్ని కోణాలలో దర్యాప్తు చేసి నిందితులను అరెస్టు చేసి వాస్తవ యజమానులకు న్యాయం చేస్తామన్నారు. ప్రభుత్వ భూములకు సంబంధించిన ల్యాండ్ ఆడిట్ పూర్తయిందని పాత్రికేయులు అడిగిన ప్రశ్నకు కలెక్టర్ సమాధానమిచ్చారు. ఎక్కడైనా ప్రభుత్వ భూములు ఆక్రమణకు గురైనట్లు ఫిర్యాదు చేస్తే బాధితులపై చర్యలు తీసుకుంటామన్నారు.

భూకుంభకోణాన్ని సీరియస్‌గా తీసుకున్నాం : ఎస్‌పి

ఒంగోలు నగరంతో పాటు చుట్టుపక్కల ప్రాంతాలలో భూ ఆక్రమణల కేసులను సీరియస్‌గా తీసుకున్నట్లు ఎస్‌పి మలికా గర్గ్ తెలిపారు. ఈ కేసులలో 572 డాక్యుమెంట్లను స్వాధీనం చేసుకున్నామని, వీటిలో 512 డాక్యుమెంట్ల పరిశీలన పూర్తయిందన్నారు. 72 డాక్యుమెంట్లు నకిలీవిగా గుర్తించామన్నారు. ఈ కేసులలో 38 మందిని అరెస్టు చేశామని, ఇతర గ్యాంగ్‌లకు ఈ కేసులతో సంబంధం ఉందో, లేదో అనే విషయాలపై దర్యాప్తు సాగుతుందన్నారు. ఫిర్యాదులు అందిన కేసులపై సిట్ బృందం వేగంగా దర్యాప్తు చేస్తుందని, వాస్తవ యజమానులకు న్యాయం చేస్తామన్నారు. నకిలీ వీలునామాలు రాసిన విషయంలో ఎవరెవరు ఉన్నారనే విషయమై దర్యాప్తు కొనసాగుతుందన్నారు. అన్ని కోణాలలో సమగ్ర దర్యాప్తు చేసి సాధ్యమైనంత త్వరగా కేసులను ముగిస్తామని తెలియజేశారు. సమావేశంలో సంయుక్త కలెక్టర్ కె.శ్రీనివాసులు పాల్గొన్నారు.

చనిపోయినా.. ఓటు పోదా.?

(మొదటిపేజీ తరువాయి)

రెండు ఓట్లు పక్కపక్కనే ఉన్నాయి. వాటిని కూడా అధికారులు తొలగించలేదు. వారి పేర్లను తొలగించవలసిందిగా ఫారం-7ను అందజేసినా.. ఇప్పటివరకు జాబితా నుండి తొలగించలేదు. **భూమిపై వారు లేకున్నా..** మార్కాపురం పట్టణానికి చెందిన మాజీ కౌన్సిలర్ బండి గోవిందమ్మ చనిపోయి దాదాపు మూడు సంవత్సరాలు కావస్తోంది. ఓటరు జాబితా నుంచి ఆమె ఓటను తొలగించాలని టిడిపి నాయకులు ఫారం-7 అందజేశారు. అయినా అధికారులకు జాబితాను సవరించలేదు. ఫలితంగా ఇటీవల ముద్రించిన ముసాయిదా ఓటర్ల జాబితాలో ఆమెకు 38వ పోలింగ్ కేంద్రం పరిధిలోని భాగం సంఖ్య 38, వరుస సంఖ్య 303లో ఆమెకు ఓటు హక్కు కల్పించారు. పోలింగ్ కేంద్రం 37 పరిధిలో దాదాపు 773 ఓట్లు ఉంటే అందులో 20 మృతుల పేర్లు జాబితాలో ఉన్నాయి. దీన్ని బట్టి చూస్తే ఇంటింటి సర్వే ఏ మాత్రం జరిగిందో ఇట్టే అర్థం చేసుకోవచ్చు.

వేల సంఖ్యలోనే..

ముసాయిదా జాబితాలో వేల సంఖ్యలో మృతుల ఓట్లు ఉన్నాయి. మార్కాపురం పట్టణ పరిధిలోని పోలింగ్ కేంద్రం 37లో 773 ఓట్లు ఉన్నాయి. వాటిలో 20 మంది మృతుల పేర్లు జాబితాలో ఉన్నాయి. ఈ మృతుల్లో ఉన్న వారు గతించి ఏళ్లు గడుస్తున్నా వారి పేర్లను జాబితాలో నుండి తొలగించేందుకు అధికారులు ఎందుకు మీనమేషాలు లెక్కిస్తున్నారో.. అందుకు గల ఆంతర్యమేమిటో అని ప్రజలు చర్చించుకుంటున్నారు. ఇలా నియోజకవర్గ వ్యాప్తంగా 2,10,242 మంది ఓటర్లు ఉన్నట్లు ముసాయిదా జాబితాను విడుదల చేశారు. ఒక్క వార్డులోనే కొంత భాగంలో 773 ఓటర్లు ఉన్న ఓటరు జాబితాలోనే 20 మంది మృతుల పేర్లు ఉంటే నియోజవర్గవ్యాప్తంగా ఆ సంఖ్యవేలల్లో ఉంటుందని ప్రతిపక్ష పార్టీలు ఆరోపిస్తున్నాయి.

సిపిఎం పాదయాత్ర ప్రారంభం

(మొదటిపేజీ తరువాయి)

యారన్, రంగులు, రసాయనాల సబ్సిడీలను పునరుద్ధరించాలని డిమాండ్ చేశారు. చేనేత రక్షణకు ఉన్న 11రకాల రిజర్వేషన్ చట్టాన్ని పటిష్టంగా అమలు చేయాలని డిమాండ్ చేశారు. 30శాతం చిలప నూలు తయారు చేయాలన్న నిబంధన విధిగా అమలు చేసి చేనేతకు అవసరమైన ముడి సరుకును సబ్బిడీపై అందించి చేనేత వత్తిలో పనిదినాలు పెంచాలని కోరారు. వాన్‌పిక్‌కు సేకరించిన భూముల్లో పారిశ్రామిక అభివద్ధి చేయాలని కోరారు. అలా చేయలేకుంటే భూములు తిరిగి రైతులకు ఇవ్వాలని డిమాండ్ చేశారు. వరి, ఇతర పంటలు సాగుచేసిన రైతులకు తక్షణం సాగునీళ్లు ఇచ్చి పంటలను కాపాడాలని కోరారు. పాదయాత్రలో సిపిఎం చీరాల కార్యదర్శి ఎన్ బాబూరావు, నాయకులు ఎం.వసంతరావు, పి కొండయ్య, జి ప్రతాప్, ఎల్ జయరాజు, డి నారపరెడ్డి, కె రాజాలు, ఆదిశంకరయ్య, గోసాల సుధాకర్, ఎం సత్యమూర్తి, వై కిషోర్, ఐవి ప్రసాదరావు, ఎం అయ్యపరెడ్డి, జి శ్రీను, సత్యవేలు, భగవాన్‌దాస్ పాల్గొన్నారు.

ప్రకటన

మహారాజ శ్రీ బాపట్ల ప్రిన్సిపల్ సీనియర్ సివిల్ జడ్జివారి కోర్టులో :బాపట్ల.

H.M.O.P.No : 142/2022

Between:

కనమర్లపూడి వెంకట శివకామేశ్వరి ....పిటీషనరు

V/s

కనమర్లపూడి వెంకట సుబ్రహ్మణ్యం .. రెస్పాండెంట్.

To

కనమర్లపూడి వెంకట సుబ్రహ్మణ్యం
S/o తిరుపతయ్య, హిందు వయసు 66 సం.
C/o కనమర్లపూడి వెంకట నరసింహరావు.
కొత్రావారివీధి, opp: పీర్ల చావిడి, బాపట్ల టౌన్,
మరియు జిల్లా ....రెస్పాండెంట్

పై నెంబరు పిటీషన్ లో రెస్పాండెంట్ అయిన మీపై పిటిషనర్ విడాకులు కోరుచూ పైనెంబరు పిటిషన్ దాఖలు చేయగా రెస్పాండెంట్ అయిన మీరు కోర్టు నోటీసు స్వీకరించకుండా కాలయాపన చేయు చున్నందున శ్రీ కోర్టు వారు ది: 17-10-2023 న ఆర్డరు 5 ,రూలు 20,సిపిసి ప్రకారం పేపరు ప్రకటన ద్వారా నోటీసు జారీ చేయ గలందులకు ఉత్తర్వులు ఇచ్చినారు. కావున మీరు ది: 17-11-2023న ఉదయం10.30 గంటల సమయంలో పై కోర్టునందు మీరు స్వయంగా గాని మీ వకీలు ద్వారా గాని హాజరై మీ యొక్కఆక్షేపణలు తెలియచేయగలరు. లేని యెడల శ్రీకోర్టువారు పరోక్షముగ పైనెంబరు పిటిషన్‌లో ఉత్తర్వులు జారి చేయగలరని ఇందు మూలముగా తెలియచేయటమైనది.

(శ్రీ కోర్టు వారి ఉత్త ర్వుల ప్రకారం)

వాయిదా తేది :17-11-2023

ఇట్లు,
SK.Z.Basha,
K.Ravi,
SK.Mansoor
Advocates,Bapatla.

HONOURABLE DEPUTY REGISTRAR OF CHITS, AT ONGOLE.

DISPUTE NO 94 OF 2022

Between
M/s Sri Sai Anjana Chit Funds India Pvt Ltd. Represented by its Foreman/Branch Manager, Ongole ....Disputent
Versus
Bolla Prathap and others ....Opponents

To

Opp-3) Ramadasu Sanjeeva Kumar, S/O Chinnaiah, aged about 46 years, Oce-Govt employer. R D.No 01-01-25(4) Mamidipalem, Ongole

Opp-4) Reddicharla Ashok Kumar, S/O Ranga Raju aged about 47 years, Oce- govt Employee, R DNo 07-129-1 East Gangavaram village, Ramabbadrapuram Road. Talluru mandal Prakasam District

Opp-5) B. Srinivasa Rao, S.0 Subba Rao, aged about 45 years, Oce-Business C/O Sai Krishna Freout Shop, at RTC Bus Stand, Ongole R/O near Qis college, Kanduluru, Prakasam District

పై నెంబరు దావా యందు నీకు chit Registrar గారి ద్వారా ఎన్ని పర్యాయములు నోటీసులు పంపిననునూ నీవు తీసుకొనక కాలయాపన చేయుచున్నందున chit Registrar గారు మీకు పేపర్ ప్రకటన ద్వారా సమన్లు ఇవ్వమని ఆర్డర్ ఇచ్చినారు పై నెంబర్ దావా మీయొక్క హాజరు నిమిత్తమై తేదీ 10.11.2023 నకు వాయిదా అయి యున్నది కనుక ఆరోజు ఉదయం 10.30 నిమి.లకు మీరు స్వయంగా వచ్చి chit Registrar గారి ఎదుట మీ యొక్క ఆక్షేపణలు ఏమైనా ఉన్న యెడల వ్రాత పూర్వకముగా తెలియజేయవలేయను లేని యెడల నీకు పరోక్షంగా తీర్మాణం చేయబడును అని తెలియజేయడమైనది

వాయిదా తేది : 10-11-2023

Order by
Deputy Registrar of Chits Ongole.

ఫీల్డ్ అసిస్టెంట్ మృతి

దొనకొండ : ఉపాధిహామీ ఫీల్డ్ అసిస్టెంట్ మురికిపూడి శాంతకుమారి(40) శుక్రవారం మృతి చెందినట్లు కుటుంబ సభ్యులు తెలిపారు. ఆమె ఇటీవల అనారోగ్యానికి గురికావటంతో ఒంగోలు వైద్యశాలలో చేర్పించగా అక్కడ చికిత్స పొందుతూ మృతిచెందినట్లు వారు తెలిపారు. శాంతకుమారి మృతదేహాన్ని ఎపిఒ దేవయ్య, ఉపాధిహామీ సిబ్బంది సందర్శించి నివాళులర్పించారు. కుటుంబ సభ్యులను పరామర్శించారు.

కందుకూరు ప్రిన్సిపల్ జూనియర్ సివిల్ జడ్జి గారి కోర్టులో

O.S.No. 912 / 2022

స్టేట్‌బ్యాంక్ ఆఫ్ ఇండియా,
శింగరాయకొండ బ్రాంచ్, తరపున
బ్రాంచి మేనేజరు, శింగరాయకొండ - వాది
Vs
కొప్పోలు వీర్ ప్రసాద్ - ప్రతివాది

టు,
కొప్పోలు వీర్ ప్రసాద్, తండ్రి **బ్రహ్మయ్య,** బింగినిపల్లి గ్రామం, శింగరాయకొండ మండలం, ప్రకాశం జిల్లా.

పై నెంబరున వాది మీపైన దావా పరిహారంనకు డిక్రీ కోరుతూ దాఖలు చేసిన దావా నందు మీకు దావా సమను నిమిత్తం **తే10-11-2023దినకు** వాయిదా వేసియున్నారు. సదరు వాయిదా రోజు **ఉదయం గం॥ 10.30 ని॥లకు** పై కోర్టువారియెదుట మీరు స్వయంగా గానీ లేదా న్యాయవాది ద్వారా గానీ హాజరై మీకు గల ఆక్షేపణలు తెలుపుకోగలరు. లేనిచో మీ పరోక్షమున తీర్మానించబడును.

వాయిదా తేది: 10-11-2023

కందుకూరు — **యం.మల్లికార్జునరావు**
తేది: 04-11-2023 — బి.కాం., బి.యల్.,
వాది తరపు న్యాయవాది

కందుకూరు ప్రిన్సిపల్ జూనియర్ సివిల్ జడ్జి గారి కోర్టులో

O.S.No. 291 / 2022

స్టేట్‌బ్యాంక్ ఆఫ్ ఇండియా,
శింగరాయకొండ బ్రాంచ్, తరపున
బ్రాంచి మేనేజరు, శింగరాయకొండ - వాది
Vs
అట్లూరి ప్రశాంత్ రాజు - ప్రతివాది

టు,
అట్లూరి ప్రశాంత్ రాజు, తండ్రి **సాల్మన్‌రాజు,** ఇంటి నెంబరు 1-607/9, కేశవరాజుకుంట, త్రోవగుంట పోస్టు, ఒంగోలు మండలం, ప్రకాశం జిల్లా.

పై నెంబరున వాది మీపైన దావా పరిహారంనకు డిక్రీ కోరుతూ దాఖలు చేసిన దావా నందు మీకు దావా సమను నిమిత్తం **తే10-11-2023దినకు** వాయిదా వేసియున్నారు. సదరు వాయిదా రోజు **ఉదయం గం॥ 10.30 ని॥లకు** పై కోర్టువారియెదుట మీరు స్వయంగా గానీ లేదా న్యాయవాది ద్వారా గానీ హాజరై మీకు గల ఆక్షేపణలు తెలుపుకోగలరు. లేనిచో మీ పరోక్షమున తీర్మానించబడును.

వాయిదా తేది: 10-11-2023

కందుకూరు — **యం.మల్లికార్జునరావు**
తేది: 04-11-2023 — బి.కాం., బి.యల్.,
వాది తరపు న్యాయవాది

सेन्ट्रल बैंक ऑफ़ इंडिया
సెంట్రల్ బ్యాంక్ ఆఫ్ ఇండియా
ట్రంక్‌రోడ్డు, ఒంగోలు - 523001
టెలి : 08592-233156, మొబైల్ : 63049 06638
Email: bmgunt0840@centralbank.co.in

డిమాండ్ నోటీసు

టు, ఋణగ్రహీత : శ్రీ అరిగ సురేష్ కుమార్, తండ్రి : ఎ. వెంకటేశ్వర్లు, ఎల్.ఐ.జి - 286, హౌసింగ్ బోర్డ్ కాలనీ, ఒంగోలు - 523001. **హామీదారు : శ్రీమతి అరిగ సుజాత,** భర్త : అరిగ సురేష్ కుమార్, ఎల్.ఐ.జి - 286, హౌసింగ్ బోర్డ్ కాలనీ, ఒంగోలు - 523001.

సబ్జెక్టు : ఋణగ్రహీతలకు సెక్యూరిటైజేషన్ మరియు ఫైనాన్షియల్ అసెట్స్ మరియు రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ (SARFAESI) చట్టం, 2002 సెక్షన్ 13 (2) ప్రకారం డిమాండ్ నోటీసు.

క్రింద సంతకం చేసిన వ్యక్తి, **సెంట్రల్ బ్యాంక్ ఆఫ్ ఇండియా యొక్క అధీకృత అధికారి** హోదాలో, సెక్యూరిటైజేషన్ అండ్ రీ కన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అస్సెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ (SARFAESI) చట్టం, 2002 (ఇకపై SARFAESI చట్టం అని పిలుస్తారు, దీని కోసం సంక్షిప్తత కొరకు) ఈ క్రింది విధంగా మీకు ఈ నోటీసును జారీ చేస్తున్నాము.

మీ అభ్యర్థన మేరకు, సెంట్రల్ బ్యాంక్ ఆఫ్ ఇండియా (ఇకపై 'బ్యాంక్' అని పిలుస్తారు) దాని **ఒంగోలు బ్రాంచ్** ద్వారా మీకు మంజూరు చేయబడినది. ఇక్కడ షెడ్యూల్ 'ఎ' లోని 3 నుండి 4 నిలువు వరుసలలో వివరించిన విధంగా ఆర్థిక సహాయం మీకు మంజూరు చేయబడినదని మీక తెలుసు.

బ్యాంక్ ఆఫ్ ఎగ్జిక్యూటింగ్, ఇంటర్ ఎలియో, సెక్యూరిటీ డాక్యుమెంట్‌లకు అనుకూలంగా సృష్టించబడిన భద్రతా ఆసక్తికి వ్యతిరేకంగా, ఆస్తి వివరాలతో పాటు షెడ్యూల్ 'బి' లో వివరంగా / పేర్కొన్న విధంగా పేర్కొన్న ఆర్థిక సహాయం మంజూరు చేయబడింది.

మీరు ఖాతాను ఆపరేట్ చేయలేదు. మరియు మంజూరు నిబంధనల ప్రకారం బ్యాంక్ బకాయిలను తిగిరి చెల్లించలేదు. మరియు తత్ఫలితంగా మీ ఖాతాను **ది. 30-09-2020 న నిరర్థక ఆస్తిగా (NPA)** వర్గీకరించ బడింది. భారతీయ రిజర్వ్ బ్యాంక్ జారీ చేసిన వర్తించే మార్గదర్శకాలకు అనుగుణంగా, బ్యాంక్ పదేపదే అభ్యర్థనలు చేసినప్పటికీ, మీరు బ్యాంక్ బకాయిలను తిరిగి చెల్లించడంలో విఫలమైయ్యారు.

మీ నుండి బ్యాంక్‌కు రావలసిన మొత్తానికి సంబంధించిన సౌకర్యాల వారీగా వివరాలు ఇక్కడ షెక్యూల్ 'ఎ'లోని 4 నుండి 10 వరకు ఉన్న నిలువు వరుసలలో పేర్కొనబడ్డాయి. ఇక్కడ షెడ్యూల్ 'ఎ'లోని 2వ మరియు 3వ నిలువు వరుసలలో వివరించిన విధంగా, వివిధ ఆర్థిక సౌకర్యాల క్రింద చెల్లించాల్సిన మొత్తం మొత్తానికి సంబంధించి మీరు చెల్లించాల్సిన మొత్తం **రూ. 6,40,116/- (అక్షరాలా ఆరు లక్షల నలభై వేల నూట పదహారు రూపాయలు మాత్రమే) మరియు మీరు పైన పేర్కొన్న మొత్తం చెల్లించడంలో విఫలమైనారు.**

కాబట్టి, మీరు SARFAESI చట్టంలోని సెక్షన్ 13 (2) ప్రకారం, చెల్లించాల్సిన మొత్తం రూ. 6,40,116/- (అక్షరాలా ఆరు లక్షల నలభై వేల నూట పదహారు రూపాయలు మాత్రమే) ది. 31-07-2023 నోటీసు తేది నుండి పూర్తి తేదీ వరకు షెడ్యూల్ 'ఎ' లో పేర్కొన్న వర్తించే వడ్డీ రేటు / ల వద్ద తదుపరి వడ్డీ మరియు ప్రకటన తేదీ నుండి 60 రోజులలోపు ఒప్పంద నిబంధనల ప్రకారం మరియు / లేదా చట్టం ప్రకారం మీ నుండి రికవరీ చేయదగిన యాదృచ్ఛిక ఖర్చులు, ఛార్జీలు మరియు ఖర్చులతో పాటు తుది చెల్లింపు.

షెడ్యూల్ - సి
వాహనం యొక్క వివరణ
మారుతి సుజికి తయారు చేసిన ఫోర్ వీలర్ వెహికల్
మోడల్ : **CELERIO ZXI IL 5MT BSIV**
వాహనం ఆర్.సి. నెం. **AP27BX2580**

తేది : 03-11-2023 — సం/- అధీకృత అధికారి
స్థలం : ఒంగోలు — సెంట్రల్ బ్యాంక్ ఆఫ్ ఇండియా

सेन्ट्रल बैंक ऑफ़ इंडिया
సెంట్రల్ బ్యాంక్ ఆఫ్ ఇండియా
ట్రంక్‌రోడ్డు, ఒంగోలు - 523001
టెలి : 08592-233156, మొబైల్ : 63049 06638
Email: bmgunt0840@centralbank.co.in

డిమాండ్ నోటీసు

టు, ఋణగ్రహీత : శ్రీ రాయసం నాగేశ్వరరావు, తండ్రి : ఆర్. శ్రీనివాసరావు, డి.నెం. 106, బలరాం కాలనీ, ఒంగోలు-523001. **హామీదారు : శ్రీ రాయసం మాలకొండయ్య,** తండ్రి : ఆర్.శ్రీనివాసరావు, హెచ్.నెం. 9-264/ఎ, కనిగిరి-523230, ప్రకాశం జిల్లా (ఎపి)

సబ్జెక్టు : ఋణగ్రహీతలకు సెక్యూరిటైజేషన్ మరియు ఫైనాన్షియల్ అసెట్స్ మరియు రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ (SARFAESI) చట్టం, 2002 సెక్షన్ 13 (2) ప్రకారం డిమాండ్ నోటీసు.

క్రింద సంతకం చేసిన వ్యక్తి, **సెంట్రల్ బ్యాంక్ ఆఫ్ ఇండియా యొక్క అధీకృత అధికారి** హోదాలో, సెక్యూరిటైజేషన్ అండ్ రీ కన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అస్సెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ (SARFAESI) చట్టం, 2002 (ఇకపై SARFAESI చట్టం అని పిలుస్తారు, దీని కోసం సంక్షిప్తత కొరకు) ఈ క్రింది విధంగా మీకు ఈ నోటీసును జారీ చేస్తున్నాము.

మీ అభ్యర్థన మేరకు, సెంట్రల్ బ్యాంక్ ఆఫ్ ఇండియా (ఇకపై 'బ్యాంక్' అని పిలుస్తారు) దాని **ఒంగోలు బ్రాంచ్** ద్వారా మీకు మంజూరు చేయబడినది. ఇక్కడ షెడ్యూల్ 'ఎ' లోని 3 నుండి 4 నిలువు వరుసలలో వివరించిన విధంగా ఆర్థిక సహాయం మీకు మంజూరు చేయబడినదని మీక తెలుసు.

బ్యాంక్ ఆఫ్ ఎగ్జిక్యూటింగ్, ఇంటర్ ఎలియో, సెక్యూరిటీ డాక్యుమెంట్‌లకు అనుకూలంగా సృష్టించబడిన భద్రతా ఆసక్తికి వ్యతిరేకంగా, ఆస్తి వివరాలతో పాటు షెడ్యూల్ 'బి' లో వివరంగా / పేర్కొన్న విధంగా పేర్కొన్న ఆర్థిక సహాయం మంజూరు చేయబడింది.

మీరు ఖాతాను ఆపరేట్ చేయలేదు. మరియు మంజూరు నిబంధనల ప్రకారం బ్యాంక్ బకాయిలను తిగిరి చెల్లించలేదు. మరియు తత్ఫలితంగా మీ ఖాతాను **ది. 29-05-2019 న నిరర్థక ఆస్తిగా (NPA)** వర్గీకరించ బడింది. భారతీయ రిజర్వ్ బ్యాంక్ జారీ చేసిన వర్తించే మార్గదర్శకాలకు అనుగుణంగా, బ్యాంక్ పదేపదే అభ్యర్థనలు చేసినప్పటికీ, మీరు బ్యాంక్ బకాయిలను తిరిగి చెల్లించడంలో విఫలమైయ్యారు.

మీ నుండి బ్యాంక్‌కు రావలసిన మొత్తానికి సంబంధించిన సౌకర్యాల వారీగా వివరాలు ఇక్కడ షెక్యూల్ 'ఎ'లోని 4 నుండి 10 వరకు ఉన్న నిలువు వరుసలలో పేర్కొనబడ్డాయి. ఇక్కడ షెడ్యూల్ 'ఎ'లోని 2వ మరియు 3వ నిలువు వరుసలలో వివరించిన విధంగా, వివిధ ఆర్థిక సౌకర్యాల క్రింద చెల్లించాల్సిన మొత్తం మొత్తానికి సంబంధించి మీరు చెల్లించాల్సిన మొత్తం **రూ. 7,95,552/- (అక్షరాలా ఏడు లక్షల తొంభై ఐదు వేల ఐదు వందల యాభై రెండు రూపాయలు మాత్రమే) మరియు మీరు పైన పేర్కొన్న మొత్తం చెల్లించడంలో విఫలమైనారు.**

కాబట్టి, మీరు SARFAESI చట్టంలోని సెక్షన్ 13 (2) ప్రకారం, చెల్లించాల్సిన మొత్తం రూ. 7,95,522/- (అక్షరాలా ఏడు లక్షల తొంభై ఐదు వేల ఐదు వందల యాభై రెండు రూపాయలు మాత్రమే) ది. 31-07-2023 నోటీసు తేది నుండి పూర్తి తేదీ వరకు షెడ్యూల్ 'ఎ' లో పేర్కొన్న వర్తించే వడ్డీ రేటు / ల వద్ద తదుపరి వడ్డీ మరియు ప్రకటన తేదీ నుండి 60 రోజులలోపు ఒప్పంద నిబంధనల ప్రకారం మరియు / లేదా చట్టం ప్రకారం మీ నుండి రికవరీ చేయదగిన యాదృచ్ఛిక ఖర్చులు, ఛార్జీలు మరియు ఖర్చులతో పాటు తుది చెల్లింపు.

షెడ్యూల్ - సి
వాహనం యొక్క వివరణ
మారుతి సుజికి తయారు చేసిన ఫోర్ వీలర్ వెహికల్
మోడల్ : **CELERIO ZXI IL 5MT BSIV**
వాహనం ఆర్.సి. నెం. **AP27BX1751**

తేది : 03-11-2023 — సం/- అధీకృత అధికారి
స్థలం : ఒంగోలు — సెంట్రల్ బ్యాంక్ ఆఫ్ ఇండియా

శింగరాయకొండలోనూ.., నకిలీ డాక్యుమెంట్ల రచ్చ

- 'రియల్' వివాదం నేపథ్యంలో వ్యక్తి కిడ్నాప్
- 78 లక్షల తీసుకొని దొంగ పత్రాలతో బురిడీ
- మోసం చేశావంటూ డబ్బులు తీసుకొన్న వ్యక్తిపై బాధితుల బంధువుల దాడి
- పోలీస్‌స్టేషన్లో పరస్పరం ఫిర్యాదులు

గాయాలతో శ్రీధర్

ప్రజాశక్తి-శింగరాయకొండ

జిల్లాలో సంచలనం సృష్టిస్తున్న నకిలీ డాక్యుమెంట్స్ వ్యవహారం పోలీసుల సీరియస్‌గా తీసుకొని పనిచేస్తున్న నేపథ్యంలో అదే తరహాలో దొంగ డాక్యుమెంట్ అగ్రిమెంట్లు సష్టించి మహిళ నుంచి రూ.78 లక్షలు నగదు తీసుకొని మోసం చేసి, ఆ తర్వాత ఆ మహిళ బంధువులు చేతిలో దెబ్బలు తిని పోలీస్‌స్టేషన్‌కు వచ్చిన సంఘటన శింగరాయకొండ రామాలయం వీదిలో చోటు చేసుకుంది. వివరాల్లోకి వెళితే.. శింగరాయకొండలోని రామాలయం వీధిలో నివాసం ఉంటున్న గాలం శ్రీధర్ శింగరాయకొండలో బ్యాటరీ వర్క్స్ చేసి జీవనం సాగిస్తున్నాడు. అతను స్థలాలు బ్రోకర్‌గా పనిచేస్తున్నట్లు అదే వీధిలో నివాసం ఉండే అనంతరాజు శ్రీదేవి అను ఆమె పరిచయమై స్థలాలు ఇప్పించమని కోరగా గత సంవత్సరంలో నాలుగు స్థలాలు ఇప్పించి అగ్రిమెంటు రాయించి కొంత నగదు తీసుకొని ఉన్నట్లు సదరు స్థలాలు వివాదాల్లో ఉండగా వాటిని త్వరలోనే పరిష్కారం చేస్తానని చెప్పినట్లు. ఈ స్థలాల విషయంలో శ్రీదేవి కాళహస్తిలో ఉన్న మేనల్లుడుకు సమాచారం ఇచ్చింది. శ్రీదేవి మేనల్లుడు నెల్లూరు నుంచి ముగ్గురు స్నేహితులతో రాగా అతన్ని తీసుకుని గురువారం రాత్రి 10:45 సమయంలో శ్రీధర్ ఇంటికి వెళ్లారు. ఇంట్లో ఉన్న శ్రీధర్‌ను బయటకు తీసుకొని వచ్చి దౌర్జన్యంగా కారులో ఎక్కించుకొని బైపాస్ రోడ్డుపై ఉన్న ఆంజనేయస్వామి విగ్రహం పక్కన ఉన్న కనుమల్ల గ్రామంలో వెళ్లే రోడ్డులోకి తీసుకొని వెళ్లి శ్రీధర్‌ను కారు నుంచి కిందకు దింపి ముగ్గురు వ్యక్తులు స్థలాల విషయంలో నగదును ఇవ్వాలని నిలదీశారు. స్థలాలకు సంబంధించి తాను మరి కొంతమందికి ఇచ్చానని శ్రీధర్ సమాధానం చెప్పడంతో వారి వివరాలు కూడా చెప్పాలన్నారు.

సరైన సమాదానం రాకపోవడంతో డబ్బులు విషయంలో మోసపోయి స్థలాలు లేక దొంగ అగ్రిమెంట్లు ఇచ్చారని నిర్ణయించుకున్నారు. దీంతో తన అత్తకు ఇవ్వాల్సిన డబ్బులు ఇవ్వమని ముగ్గురు కర్రలతో కొట్టి పోలీస్‌స్టేషన్‌కు తీసుకెళ్లారు. పోలీస్ స్టేషన్ వద్ద ఇరువురు డబ్బులు విషయంలో ఘర్షణ వాతావరణం చోటుచేసుకుంది. ఇరు వర్గాల ఫిర్యాదులను పోలీసులు తీసుకొని శ్రీధర్ పై దాడి చేసిన ముగ్గురిని పోలీసులు అదుపులోకి తీసుకొని విచారిస్తున్నారు. డబ్బులు ఇవ్వకపోతే వదలమని, చంపుతామని బెదిరించినట్లు శ్రీధర్ ఇచ్చిన రిపోర్టు స్వీకరించి. శ్రీధర్‌ను కందుకూరి ఏరియా వైద్యశాలకు తరలించారు ఓ పక్క జిల్లాలో నకిలీ డాక్యుమెంట్లు నకిలీ రిజిస్ట్రేషన్‌లతో ఒంగోలు కేంద్రంగా సంచలనం సష్టిస్తున్న నేపథ్యంలో శింగరాయకొండలో అదే తరహాలో జరిగిన దొంగ అగ్రిమెంట్లు వ్యవహారంలో పోలీసులు ఏ విధంగా వ్యవహరిస్తారనేది చర్చగా మారింది. ఓ పక్క మోసపోయిన మహిళ తనకు న్యాయం చేయాలని పోలీసులను వేడుకుంటుంది. మరో పక్క గాయపడిన వ్యక్తి తనకు న్యాయం చేయాలని వేడుకుంటున్నారు. ఇరు వర్గాలను పోలీసులు విచారిస్తున్నారు. శింగరాయకొండ ఎస్ఐ టి శ్రీరామ్ కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

రోడ్డు ప్రమాదంలో వ్యక్తి మృతి

ప్రజాశక్తి- కారంచేడు

బొలేరో వాహనం ఢీకొని రిటైర్డ్ విద్యుత్ ఉద్యోగి మృతి చెందిన సంఘటన కారంచేడు రోడ్డులో శుక్రవారం చోటు చేసుకుంది. కారంచేడు ఎస్ఐ జి శ్రీనివాసరావు తెలిపిన వివరాలు ప్రకారం చీరాలకు చెందిన రిటైర్డ్ విద్యుత్ ఉద్యోగి ఆర్.నాగభూషణం(65) శుక్రవారం నాడు యూనియన్ పని మీద కారంచేడు వచ్చి తిరిగి చీరాలకు బైక్ పై చీరాల వెళుతుండగా అతివేగంగా వచ్చిన బొలెరో వాహనం నారాయణ బైకును ఢీకొనడంతో కింద పడి తలకు బలమైన గాయాలయ్యాయి. అతనిని చీరాల ప్రభుత్వ ఆసుపత్రికి తరలించేసరికే మృతి చెందినట్లుగా తెలిపారు. మృతుడి కుమారుడి ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసినట్లుగా, ప్రమాదానికి కారణమైన బొలెరో వాహనాన్ని, డ్రైవర్‌ని అదుపులోకి తీసుకునట్లు ఎస్ఐ శ్రీనవాసరావు తెలిపారు.

బాలుడ్ని తల్లిదండ్రులకు అప్పగిస్తున్న పోలీసులు

తల్లిదండ్రుల చెంతకు బాలుడు

ప్రజాశక్తి-కనిగిరి

కనిపించకుండాపోయిన బాలుడిని పోలీసులు తల్లిదండ్రుల చెంతకు చేర్చారు. వివరాలిలా ఉన్నాయి. కనిగిరి పట్టణం శివనగర్ కాలనీకి చెందిన బూసిరాజు పెద్ద చెన్నయ్య కుమారుడు వెంగబాబు ఒంగోలులో ఇంటర్మీడియట్ చదువుతున్నాడు. దసరా సెలవులకు ఇంటికి వచ్చి తిరిగి ఈ నెల 1న కాలేజీకి వెళ్లేందుకు ఇంటి నుంచి బయలుదేరి వెళ్లాడు. అయితే కుమారుడు కాలేజీకి చేరకపోవడంతో ఆందోళన చెందిన కుటుంబ సభ్యులు 2వ తేదీన స్థానిక పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేశారు. విచారించిన పోలీసులు బాలుడిని శుక్రవారం తల్లిదండ్రులకు అప్పగించారు. దీంతో బాధిత తల్లిదండ్రులు కనిగిరి ఇన్‌ఛార్జి ఎస్ఐ మాధవరావుకు కృతజ్ఞతలు తెలిపారు.

అదుపు తప్పి కారు బోల్తా

ప్రజాశక్తి-కంభం రూరల్

అదుపు తప్పి కారు బోల్తా పడిన ఘటన మండలంలోని జంగంగుంట్ల గ్రామం వద్ద శుక్రవారం జరిగింది. కడప జిల్లా కాశీనాయన మండలానికి చెందిన జడ్పిటిసి సత్యనారాయణరెడ్డి విజయవాడ నుంచి కడపకు వెళుతూ జంగంగుంట్ల గ్రామం దాటిన తర్వాత వేగంగా వెళుతున్న కారు అదుపుతప్పి పల్టీలు కొట్టుకుంటూ రహదారి పక్కన ఉన్న పొలంలో పడిపోయింది. ప్రమాదంలో గాయాలైన క్షతగాత్రునికి మెరుగైన చికిత్స కోసం ఒంగోలు తరలించారు.

ఘటనా స్థలాన్ని పరిశీలిస్తున్న పోలీసులు

అదుపు తప్పి వాహనం ఢీ.. ఒకరికి గాయాలు

ప్రజాశక్తి-శింగరాయకొండ

అదుపు తప్పి వాహనం ఢీకొని వ్యక్తికి గాయాలైన సంఘటన శింగరాయకొండ జాతీయ రహదారి పరిధిలో గురువారం రాత్రి జరిగింది. శింగరాయకొండ జాతీయ రహదారి పరిదిలో ఉన్న పెరల్ డిక్షనరీ ఫ్యాక్టరీ ఎదురుగా ఒంగోలు వైపు నుంచి ఫ్యాక్టరీ లోపలకు వెళుటకు లారీ అకస్మాత్తుగా స్లో అవ్వగా వెనుకాల వస్తున్న మరో లారీ అదుపుతప్పి బలంగా ఢీకొంది. దీంతో లారీ డ్రైవర్ క్యాబిన్లో ఇరుక్కుపోయాడు. తమిళనాడు రాష్ట్రంలోని మధురైకి చెందిన డ్రైవర్ శ్రీరామాన్ దాదాపు 45 నిమిషాల పాటు క్యాబిన్లో ఇరుక్కుపోయి ఉన్నాడు. అటు జాతీయ రహదారి పోలీసులు, ఇటు 108 సిబ్బంది రంగంలోకి క్యాబిన్ పగలగొట్టి డ్రైవర్ను బయటకు తీశారు. తీవ్ర గాయాలతో ఉన్న డ్రైవర్‌ను 108 వాహనంలో ఒంగోలు రిమ్స్‌కు తరలించారు. శింగరాయకొండ పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

జాతీయ సాధన సర్వే పరీక్ష

ప్రజాశక్తి-యర్రగొండపాలెం

మండలంలోని 33 పాఠశాలల్లో 3, 4, 5 తరగతులకు చెందిన 1351 మంది విద్యార్థులకు గాను 1240 మంది జాతీయ సాధన సర్వే పరీక్ష రాసినట్లు ఎంఈవో పి ఆంజనేయులు శుక్రవారం తెలిపారు. ఇందుకు గాను 47 మంది ఫీల్డ్ ఇన్విజిలేటర్స్‌ని వినియోగించినట్టు తెలిపారు. ఈ పరీక్ష ద్వారా విద్యార్థుల సామర్థ్యాలను తెలుసుకోడానికి విలుపడుతుందన్నారు. మండలాన్ని ఆరు రూట్లుగా విబజించి సిఆర్‌పిలను రూట్ ఆఫీసర్లుగా నియమించినట్లు తెలిపారు. ప్రతి తరగతిలో 30 మంది గానీ, అంతకు తక్కువ గానీ విద్యార్థులు పరీక్ష రాసినట్లు తెలిపారు.

వైద్య ఖర్చులకు ఆర్థిక సాయం అందజేత

ప్రజాశక్తి-యర్రగొండపాలెం

గుండె సంబంధిత వ్యాధితో బాధ పడుతున్న యర్రగొండపాలెనకు చెందిన పగడాల శివ కుమారుడు దినేష్‌కు యర్రగొండపాలెంలోని శ్రీ గౌతమి జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్ గుంటక త్రిపురారెడ్డి శుక్రవారం రూ. ఐదు వేలు ఆర్థిక సహాయం అందజేశారు. త్రిపురారెడ్డి బాలుని తల్లిదండ్రులతో మాట్లాడి దినేష్ ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకున్నారు. దినేష్‌కు మెరుగైన వైద్య సహాయం అందుతుందని, దాతలు ముందుకు వస్తారని చెప్పారు. భయపడకుండా బాలునికి వైద్య చికిత్సలు చేయించాలని తెలిపారు. ఆపదలో ఉన్న పేద కుటుంబానికి చెందిన దినేష్‌కు ఆదుకునేందుకు మానవత్వం ఉన్న ప్రతి ఒక్కరూ ముందుకు రావాలని కోరారు. ఈ కార్యక్రమంలో ముస్లిం మూత్ సొసైటి అధ్యక్షుడు షేక్ ఇస్మాయిల్, దినేష్ తల్లిదండ్రులు పాల్గొన్నారు.

ఆర్థిక సహాయం అందజేస్తున్న దృశ్యం

డిఇఒ అక్రమాలపై విచారణ జరిపించండి

ప్రజాశక్తి- ఒంగోలు కలెక్టరేట్

ప్రభుత్వం మంజూరు చేసిన 28 టీచర్ పోస్టుల భర్తీలో అక్రమాలకు పాల్పడుతున్న ఎంఈఒ, డిఈఒలపై విచారణ జరిపించాలని బిసి రిజర్వేషన్ పరిరక్షణ సమితి రాష్ట్ర అధ్యక్షుడు పోటికలపూడి జయరాం కలెక్టర్ ఏఎస్ దినేష్ కుమార్‌కు ఫిర్యాదు చేశారు. శుక్రవారం మాదిగ సంక్షేమ పోరాట సమితి రాష్ట్ర అధ్యక్షులు కొమ్ము సుజన్ మాదిగ, బిసి నేత జయరామ్‌లు కలెక్టర్ దినేష్ కుమార్‌ను కలిశారు. డిఇఒ సుబ్బారావును పిలిపించి మాట్లాడతానని, టీచర్ పోస్టులు పారదర్శకంగా భర్తీ అయ్యేలా చర్యలు తీసుకుంటానని కలెక్టర్ దినేష్ కుమార్ జయరాం, సుజన్ మాదిగలకు హామీ ఇచ్చారు.

మోడీ, జగన్‌లతో రాష్ట్రానికి తీరని నష్టం

ప్రజాశక్తి-మార్కాపురం

కేంద్రంలో మోడీ, రాష్ట్రంలో జగన్ ప్రజలకు నష్టం కలిగించేలా పాలన సాగిస్తున్నారని రాజ్యసభ మాజీ సభ్యులు, 20 సూత్రాల కమిటీ మాజీ చైర్మన్, ఏపి కాంగ్రెస్ మీడియా కమిటీ చైర్మన్ ఎన్.తులసిరెడ్డి ధ్వజమెత్తారు. శుక్రవారం స్థానిక ప్రెస్‌క్లబ్‌లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో తులసిరెడ్డి మాట్లాడారు. స్వాతంత్ర్యం వచ్చిన తరువాత 13 మంది ప్రధాన మంత్రులు పనిచేసినా రూ.46లక్షల కోట్లు అప్పు మాత్రమే చేశారన్నారు. మోడీ పదేళ్ల కాలంలో రూ.115 లక్షల కోట్లు అప్పు చేసినట్లు చెప్పారు. దేశాన్ని కారుచౌకగా అమ్మే పనిలో ప్రధాని నరేంద్రమోడీ, కేంద్ర హోంశాఖ మంత్రి అమిత్‌షాలు ఉన్నారన్నారు. గ్యాస్, పెట్రోలు, డీజిల్ ధరలను మోడీ పెంచారన్నారు. మణిపూర్‌లో జరుగుతున్న ఘోరాలు నియంత్రించడంలో కేంద్రం విఫలమైందన్నారు. ఆంధ్రప్రదేశ్‌కు ప్రత్యేక హోదా ఇస్తామని చెప్పిన బిజెపి ప్రభుత్వం ఎగనామం పెట్టిందన్నారు. కిరణ్‌కుమార్‌రెడ్డి సిఎంగా ఉన్న సమయానికి రూ.లక్ష కోట్లు అప్పు ఉందన్నారు. చంద్రబాబు కాలంలో రూ. 2లక్షల కోట్లకు చేరిందన్నారు. సిఎం జగన్ కాలంలో రూ. 7.5లక్షల కోట్లకు అప్పులు చేరాయన్నారు. తాలిబన్ల కంటే దారుణంగా పాలన సాగిస్తున్నారని జగన్‌పై మండి పడ్డారు. రాష్ట్రంలో జగన్, బాబు, పవన్‌ల పార్టీలకు ఓటేస్తే... బిజెపికి ఓటేసినట్లేనని, బిజెపితో అత్యంత ప్రమాదం ఏర్పడిందని, ప్రజలు గమనించాలని కోరారు. రాష్ట్రంలో, కేంద్రంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రావాల్సిన అవసరం ఉందని ప్రజలు గుర్తించాలని విజ్ఞప్తి చేశారు. అనంతరం పలువురు కాంగ్రెస్ పార్టీలో చేరారు. ఈ సమావేశంలో కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర అధికార పార్టీ ప్రతినిధి షేక్ సైదా, మార్కాపురం నియోజకవర్గ సమన్వయకర్త సయ్యద్ జావిద్ అన్వర్, పార్టీ నాయకులు గాలి వెంకటరామిరెడ్డి పాల్గొన్నారు.

నోటీసు
మహారాజశ్రీ ఒంగోలు ఫ్యామిలీ జిల్లా జడ్జి వారి కోర్టులో
IA NO :1591/2023
IA. /2023
OS NO: 57/2015
సాదినేని శ్రీనివాసులు .... పిటిషనర్
వర్సెస్
పొడపాటి రమాదేవి ... రెస్పాండెంట్
To
పొడపాటి రమాదేవి
భర్త రామయ్య డోర్ నెంబర్4-97-1,
కొండముడుసు పాలెం గ్రామం, కందుకూరు
మండలం, ప్రకాశం జిల్లా
పై తెలిపిన కోర్టు వారి ఎదుట పై తెలిపిన పిటీషనరు పై తెలిపిన నెంబరు న ఈ దావాలో ఆర్డర్ 9రులు 13 CPC ప్రకారం ఈ దావాలోని డిక్రిని SETASEDE చేయించమని మరియు సదరు పిటిషన్ దాఖాల పరచుటలో జరిగిన 1564 రోజుల ఆలస్యము క్షమించమని SEE5 లిమిటేషన్ యాక్ట్ కింద దాఖలు పరచిన పిటిషన్లను రిప్రజెంటేషన్ చేయుటలో జరిగిన 1010 రోజుల ఆలస్యం ను క్షమించమని పిటిషన్ను దాఖలు పరుచుకుని ఉన్నారు ఇందు విషయమై మీకు ఎలాంటి ఆక్షేపణలున్న పై తెలిపిన కోర్టు వారి ఎదుట తేది 15-11-2023 న ఉదయం 10 గంటల 30 నిమిషాలకు హాజరుపడి మనవి చేసుకోనవలయును లెని యెడల మీ పరోక్షమందు పై పిటిషన్ను తీర్మానించదరని తెలపడమైనది
// కోర్టువారి ఉత్తర్వుల మేరకు //
ఇట్లు
M.అజయ్ బాబు
G.రామమూర్తి
పిటిషనరు తరపు అడ్వకేట్స్
ఒంగోలు

CHANGE OF NAME
We, **Mandalapu Suman, Mandalapu Vidyalatha** are staying at H.No : 1-74, Vidyanagar 8th lane, Mulaguntapadu, Singaraya konda, Prakasam-dist, Andhra Pradesh Pin: 523101. We have changed our son name from **Mandalapu V S Sumeadhan** to **Mandalapu Arjun chowdary**. Here after his name is known as **Mandalapu Arjun chowdary**

సిఐ శేషగిరిరావు బాధ్యతల స్వీకరణ

ప్రజాశక్తి - చీరాల

సిఐ శేషగిరిరావు

ఒకటవ పట్టణ సీఐగా శేషగిరిరావు శుక్రవారం ఉద్యోగ బాధ్యతలు తీసుకున్నారు. ఇప్పటి వరకు ఆయన తాడేపల్లి సీఐగా విధులు నిర్వహించారు. బదిలీపై చీరాలకు వచ్చారు. ఈ సందర్భంగా ఆయన మీడియాతో మాట్లాడారు. శాంతి భద్రత కల్పించడంలో అహర్నిశలు కృషి చేస్తానని అన్నారు. ట్రాఫిక్ సమస్య ఎక్కువగా ఉంటుందని అన్నారు. ట్రాఫిక్‌పై ప్రత్యేక దృష్టి వహించి నియంత్రణకు కృషి చేస్తానని అన్నారు. స్నేహపూరిత వాతావరణంలో విధులు నిర్వహిస్తు లా అండ్ ఆర్డర్ సమస్యలు తలెత్తకుండా పరిరక్షిస్తానని అన్నారు. ప్రజలు సహకరించాలని కోరారు.

వెంకటేష్‌ను పరామర్శిస్తున్న లారీ అసోసియేషన్ నేతలు

వెంకటేష్‌కు పరామర్శ

ప్రజశక్తి - చీరాల

రోడ్డు ప్రమాదంలో గాయపడి హైదరాబాద్ యశోధ హాస్పిటల్‌లో చికిత్స అనంతరం బంజారాహిల్స్ లోని తన నివాసంలో ఉన్న వైసిపి ఇన్చార్జి కరణం వెంకటేష్ బాబును లారీ ఓనర్స్ అసోసియేషన్ అధ్యక్షులు గవిని మురళి, ఉపాఅధ్యక్షులు వల్లేపు శ్రీనివాసరావు శుక్రవారం పరామర్శించారు. ఆయన యోగ క్షేమాలను అడిగి తెలుసుకున్నారు. త్వరగా కోలుకొని ప్రజాసేవలో కొంసాగించాలని ఆకాంక్షించారు. పలువురు రాజకీయ ప్రముఖులు, కరణం అభిమానులు హైదరాబాద్ వెళ్లి పరామర్శిస్తున్నారు.

ఎల్‌జి లక్కీడ్రాలో బహుమతి అందజేస్తున్న ఎల్‌జి ప్రతినిధులు

బహుమతులు అందజేత

ప్రజాశక్తి - చీరాల

ఎల్‌జి కస్టమర్లకు నాణ్యమైన గృహోపకరణాల ఉత్పత్తులను ప్రజలకు అందుబాటు ధరలలో అందిస్తుందని ఎల్‌జి బ్రాంచ్ మేనేజర్ కిషోర్ కుమార్, కంపెనీ స్టాఫ్ షోరూం అధినేత టి చంద్రమౌళి అన్నారు. పేరాలలోని ఎల్‌జి షోరూంలో ఎల్‌జి కంపెనీ ఇండియా సెలబ్రేషన్ లక్కీ డ్రాను నిర్వహించారు. ఈ సందర్భంగా ఎల్ జి ప్రతినిధులు మాట్లాడుతూ దసరా పండుగ సందర్భంగా ఖాతాదారులకు ప్రత్యేక ఆఫర్లను, లక్కీ డ్రాను ఎల్‌జి కంపెనీ నిర్వహించిందని అన్నారు. పండుగ ఆఫర్లలో మండలంలోని తోటవారిపాలెంకు చెందిన చేపూరి దేవి పేరాల ఎల్‌జి బెస్ట్ షాపి ఆదిత్య కార్పోరేషన్‌లో ఎల్‌జి ఎల్‌ఈడి కొనుగోలు చేసిందని అన్నారు. రూ.5లక్షల విలువైన ఎల్‌జి డ్రీమ్ హోమ్ ప్యాకేజీ ఓఎల్ఇడి టివి, వాషింగ్ మిషన్, వాటర్ ప్యూరిఫైయర్, మైక్రో ఓవెన్, ఫ్రిజ్‌ను ఆమెకు అందజేశారు. ఈ సందర్భంగా విజేత దేవి మాట్లాడుతూ తమకు లక్కీ డ్రా రావటం ఎంతో ఆనందంగా ఉందని అన్నారు. కస్టమర్ల విశ్వాసంను ఎల్‌జి చూరుగొంటుందని అన్నారు.ద

5న ఉచిత కంటి వైద్యశిబిరం

ప్రజాశక్తి - పర్చూరు

ఎంఎల్ఎ ఏలూరి

స్థానిక వైఆర్ హై స్కూల్లో ఈనెల 5న ఉచిత మెగా కంటి వైద్య శిబిరాన్ని ఏలూరి చారిటబుల్ ట్రస్ట్, నోవా అగ్రిటెక్ ఆధ్వర్యంలో శంకర్ కంటి ఆసుపత్రి సహకారంతో నిర్వహిస్తున్నట్లు ఎంఎల్ఎ ఏలూరి సాంబశివరావు తెలిపారు. ఆదివారం ఉదయం 8గంటల నుంచి ఉచిత వైద్య శిబిరంలో పరీక్షలు చేస్తారని తెలిపారు. కంటి వైద్య శిబిరంలో బిపి, షుగర్, రక్త, కంటి వైద్య పరీక్షలు చేస్తారని తెలిపారు. అవసరమైన వారికి శంకర్ కంటి ఆసుపత్రిలో శస్త్ర చికిత్సలు చేస్తారని అన్నారు.

కార్మికులకు రూ.26 వేల వేతనం ఇవ్వాలి

ప్రజాశక్తి - భట్టిప్రోలు

మాట్లాడుతున్న ఐద్వ రాష్ట్ర కార్యదర్శి డి రమాదేవి

అసంఘటిత రంగంలో పనిచేసే కార్మికులకు నెలకు రూ.26వేలు కనీస వేతనం ఇవ్వాలని ఐద్వా రాష్ట్ర ప్రధాన కార్యదర్శి డి రమాదేవి డిమాండ్ చేశారు. స్థానిక ప్రజా సంఘాల కార్యాలయంలో శుక్రవారం జరిగిన సిఐటియు మండల విస్తృతస్థాయి సమావేశంలో ఆమె మాట్లాడారు. కాంట్రాక్టు ఉద్యోగులను రెగ్యులర్ చేయాలని కోరారు. స్కీం వర్కర్లుగా ఉన్న అంగన్వాడి, ఆశ, పంచాయతీ పారిశుద్ధ్య కార్మికులను ప్రభుత్వ ఉద్యోగులుగా గుర్తించాలని డిమాండ్ చేశారు. రాష్ట్రానికి ప్రత్యేక హోదా ఇవ్వకుండా, విభజన చట్టంలోని హామీలను అమలు చేయకుండా, రాజధాని నిర్మాణానికి నిధులు కేటాయించకుండా, రాష్ట్ర ప్రజలను నిలువన నమ్మించి మోసం చేసిన బీజేపీని ప్రజలు వ్యతిరేకించాలని కోరారు. నల్ల చట్టాలు తెచ్చి భావ ప్రకటన స్వేచ్ఛను హరించి వేస్తూ తీవ్ర నిర్బంధాలు ప్రయోగించి ప్రజాస్వామిక హక్కులను కాలరాస్తున్న కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల దుర్మార్గపు చర్యలపై ప్రజలంతా ఐక్యంగా పోరాడాలని అన్నారు. గ్యాస్ రూ.400లకే ఇవ్వాలని, పెట్రోల్, డీజిల్ లీటరు రూ.60లకే ఇవ్వాలని కోరారు. ఒక యూనిట్ విద్యుత్తు ఒక రూపాయికే ఇవ్వాలని డిమాండ్ చేశారు. నాణ్యమైన విద్య, వైద్యం, త్రాగునీరు అందించాలని అన్నారు. సామాజిక న్యాయం, ప్రైవేటు రంగంలో రిజర్వేషన్ల అమలు చేయాలని అన్నారు. కుల గణన చేయాలన్నారు. వివక్షపై కఠిన చర్యలు తీసుకోవాలన్నారు. సబ్ ప్లాన్ అమలు చేయాలని కోరారు. దళితులకు రక్షణ, జస్టిస్ పున్నయ్య కమిటీ సిఫార్సులు అమలు చేయాలన్నారు. డప్పు, చర్మకారులు, కళాకారులకు పెన్షన్ సౌకర్యం కల్పించాలని డిమాండ్ చేశారు. మైనార్టీ హక్కుల పరిరక్షణ, రిజర్వేషన్ అమలు, మతసామరస్యం, రంగనాథ్ మిశ్రా కమిటీ సిఫారసులు అమలు చేయాలని కోరారు. ఇలాంటి సమస్యల పరిష్కారానికి సిపిఎం చేపట్టిన ప్రజా రక్షణ బేరి యాత్రను విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. నవంబర్ 15న విజయవాడలో జరిగే బహిరంగ సభకు ప్రజలు హాజరు కావాలని కోరారు. సిపిఎం జాతీయ కార్యదర్శి సీతారాం ఏచూరి, పోలీస్ బ్యూరో సభ్యులు బివి రాఘవులు, సిపిఎం రాష్ట్ర కార్యదర్శి వి శ్రీనివాసరావు హాజరవుతారని తెలిపారు. సమావేశానికి సిఐటియు మండల కార్యదర్శి జి సుధాకర్ అధ్యక్షత వహించారు. కార్యక్రమంలో సిపిఎం నాయకులు టి కృష్ణమోహన్, ఎం సత్యనారాయణ, పి మనోజ్ పాల్గొన్నారు.

8న విద్యాసంస్థల బంద్

ప్రజాశక్తి - భట్టిప్రోలు

పోస్టర్ ఆవిష్కరిస్తున్న ఎస్ఎఫ్ఐ జిల్లా అధ్యక్షులు మనోజ్

విశాఖ ఉక్కు ప్రైవేటీకరణకు వ్యతిరేకంగా, కడప ఉక్కు పరిశ్రమను స్థాపించాలని డిమాండ్ చేస్తూ ఎస్ఎఫ్ఐ, విద్యార్థి సంఘాల ఆధ్వర్యంలో నవంబర్ 8న విద్యా సంస్థల బందును విజయవంతం చేయాలని ఎస్ఎఫ్ఐ జిల్లా అధ్యక్షులు పి మనోజ్ కోరారు. స్థానిక గాయత్రి అకాడమీలో బందు పోస్టర్లను శుక్రవారం ఆవిష్కరించారు. ఈ సందర్భంగా మనోజ్ మాట్లాడుతూ ఎంతో మంది త్యాగాల ఫలితంగా సాధించుకున్న విశాఖ ఉక్కును ప్రభుత్వమే నష్టాల్లోకి నెట్టి నష్టాల పేరుతో ప్రవేశికరణ చేస్తామని కేంద్రంలోని బిజెపి ప్రకటించడం దుర్మార్గమైన చర్యని అన్నారు. విశాఖ ఉక్కు ప్రవేటీకరణ వ్యతిరేక ఉధ్యమం నవంబర్ 8నాటికి వెయ్యి రోజులు పూర్తవుతుందని అన్నారు. కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ నాయకులు మొహిద్దిన్ జగదీష్, తదితరులు పాల్గొన్నారు.

సమావేశంలో సూచనలిస్తున్న ఆర్ఓ ఉమాదేవి

సమస్య లేకుండా చూడాలి

ప్రజాశక్తి - అద్దంకి

ఎన్నికలు సమీపిస్తున్నందున శాంతి భద్రతల సమస్యలు తలెత్తకుండా చర్యలు తీసుకోవాలని ఎన్నికల రిటర్నింగ్ అధికారి ఉమాదేవి కోరారు. స్థానిక తహసిల్దార్ కార్యాలయంలో నియోజకవర్గంలోని అధికారులతో బాపట్ల డిఎస్పి వెంకటేశ్వర్లుతో కలిసి శుక్రవారం సమావేశం నిర్వహించారు. ఐదు మండలాల తహశీల్దార్లు, సీఐలు, ఎస్సైలతో ఎన్నికల ప్రణాళికలపై మాట్లాడారు. 2014, 2019 పార్లమెంట్, అసెంబ్లీ ఎన్నికలలో జరిగిన సంఘటనలను, సమస్యాత్మక పోలింగ్ కేంద్రాలను దృష్టిలో ఉంచుకొని రెవెన్యూ, పోలీస్ శాఖ సమన్వయంతో ప్రణాళికను ముందుగా తయారు చేసుకోని పనిచేయాలని సూచించారు. డిఎస్పి వెంకటేశులు మాట్లాడుతూ సమస్యాత్మక గ్రామాల్లో పర్యటించి గొడవలకు తావు లేకుండా అవగాహన సదస్సులు నిర్వహించాలని సూచించారు.

'ప్రజారక్షణభేరి' కరపత్రాలు పంపిణీ

ప్రజాశక్తి - భట్టిప్రోలు

ప్రజారక్షణ భేరి కరపత్రాలు పంపిణీ చేస్తున్న సిపిఎం నేతలు

భట్టిప్రోలు పంచాయితీ అద్దేపల్లి గ్రామంలో సిపిఎం ఆధ్వర్యంలో చేపట్టిన ప్రజారక్షణభేరి యాత్రను విజయవంతం చేయాలని కోరుతూ శుక్రవారం కరపత్రాలు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు టి కృష్ణమోహన్ మాట్లాడుతూ ప్రజా సమస్యల పరిష్కారం కోసం కర్నూలు నుండి ప్రారంభమైన సిపిఎం ప్రజా రక్షణభేరి బస్సు యాత్ర ఈనెల 8న సాయంత్రం భట్టిప్రోలు చేరుకుంటుందని తెలిపారు. స్థానిక రథం సెంటర్లో జరిగే బహిరంగ సభను జయప్రదం చేయాలని కోరారు. సిపిఎం భట్టిప్రోలు మండల కమిటీ ఆధ్వర్యంలో అద్దేపల్లి అంబేద్కర్ విగ్రహం నుండి ప్రారంభమైన పాదయాత్రతో భట్టిప్రోలు వీధుల్లో పర్యటించి కరపత్రాలు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో సిపిఎం నాయకులు జి సుధాకర్, ఎం సత్యనారాయణ, పి అహరోను, బట్టు నాగమల్లేశ్వరరావు, దీపాల సత్యనారాయణ, శ్రీనివాస రావు, ఎస్ఎఫ్ఐ నాయకులు పి మనోజ్ పాల్గొన్నారు.

సురక్ష వైద్య కిట్లు అందజేస్తున్న ఛైర్మన్ జంజనం

ఆరోగ్య సురక్షతో మెరుగైన వైద్యం

ప్రజాశక్తి - చీరాల

ఆరోగ్యం సురక్షను ప్రజలు అందరు సద్వినియోగం చేసుకోవాలని మున్సిపల్ ఛైర్మన్ జంజనం శ్రీనివాసరావు అన్నారు. హరిప్రసాదనగర్ కమ్యూనిటీ హాల్‌లో శుక్రవారం సురక్ష వైద్యశిభిరం నిర్వహించారు. కార్యక్రమంలో కమిషనర్ కె రామచంద్రరెడ్డి, వైస్ ఛైర్మన్ బొనిగల జైసన్ బాబు, వైసిపి వార్డు ఇంచార్జులు శిఖా సురేష్, ప్రసాదరెడ్డి, కౌన్సిలర్ కీర్తి వెంకటరావు, బత్తుల అనిల్ కుమార్, కంప అరుణ్ కుమార్, మెడికల్ ఆఫీసర్లు పాల్గొన్నారు.

'ల్యాబ్ టెక్నీషియన్' కమిటీ ఎన్నిక

ప్రజాశక్తి - బాపట్ల

బయ్యా శంకర్

కె సత్యంరాజు

రాష్ట్ర మెడికల్ అండ్ ల్యాబ్ టెక్నీషియన్ అసోసియేషన్ బాపట్ల జిల్లా నూతన కమిటీని శుక్రవారం స్థానిక ఎన్జీఓ హోంలో ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. బాపట్ల, చీరాల, అద్దంకి వైద్య ఆరోగ్య శాఖ డివిజన్లలో వివిధ విభాగాల్లో పని చేస్తున్న ప్రైమరీ హెల్త్ సెంటర్లు, అర్బన్ హెల్త్ సెంటర్లు, వైద్య విధాన పరిషత్ ల్యాబ్ టెక్నీషియన్ల సమావేశంలో జిల్లా కార్యవర్గాన్ని ఎన్ను కున్నారు. అసోసియేషన్ జిల్లా అధ్యక్షులుగా బయ్యా శంకర్, గౌరవాధ్యక్షులు కె భవానిశంకరరావు, అసోసియేట్ అధ్యక్షులు పి శ్యామల, ప్రధాన కార్యదర్శి కె సత్యంరాజు, కోశాధికారి హరిచందన, కార్యదర్శి కిరణ్ కుమార్, జిల్లా ఆర్గనైజింగ్ కార్యదర్శి బి శివాజీ, ఉపాధ్యక్షులు కె శ్యాంసుందర్‌బాబు, ఎం సుబ్బారావు, సుకన్య, వెంకటరావు, సహాయ కార్యదర్శులు వి హెచ్ శేషగిరి, నరసింహరావు, కె వెంక టేశ్వర్లు, సతీష్, శాంతి, జిల్లా కమిటీ సభ్యులుగా సలీం, మమత, విజయ, హరికృష్ణయాదవ్, కేశవ, తిరుపతమ్మ, తిరుమలరావు, ప్రశాంతి, వెంకటరమణ, నాగిని చంద్ర శేఖర్, గోపి, పి నాగబాబు ఎన్నికైనట్లు అధ్యక్షులు బయ్యా శంకర్ తెలిపారు.

విద్యార్థులకు ప్రతిభా పరీక్ష

ప్రజాశక్తి - అద్దంకి

పరీక్ష పర్యవేక్షిస్తున్న ఎంఇఒ

పట్టణ, మండలంలోని ప్రభుత్వ, ప్రైవేట్ పాఠశాల్లలో రాష్ట్రస్థాయి ఎచీవ్‌మెంట్ ఎడ్యుకేషనల్ సర్వే టాలెంట్ టెస్ట్ శుక్రవారం నిర్వహించినట్లు ఎంఇఒ2 బి సుధాకరరావు తెలిపారు. ఈ మెరిట్ టెస్ట్‌లో 3వ తరగతి విద్యార్థులు 443 మందికి 430 మంది, 6వ తరగతి విద్యార్థులు 469మందికి 464 మంది, 9వ తరగతి విద్యార్థులు 506మందికి 502మంది హాజరైనట్లు తెలిపారు. ఈ పరీక్షలను ఎంఇఒలు గంగాధర్, సుధాకరరావు,హెచ్‌ఎంలు కెవి శ్రీనివాసరావు, వి శ్రీనివాసులు, క్లస్టర్ రిసోర్స్ పర్సన్ లు పర్యవేక్షించారు.

పాఠశాలకు ప్రింటర్ బహూకరణ

ప్రజాశక్తి - రేపల్లె

పాఠశాలకు ప్రింటర్ అందజేస్తున్న దాతలు

మండలంలోని చెన్నుపల్లివారిపాలెం సర్పంచ్ ముత్తిరెడ్డి జయరామయ్య సోదరుడు రవి కుమార్తె లాస్య జన్మదిన వేడుకల సందర్భంగా మండల పరిషత్ ప్రాథమిక పాఠశాలకు హెచ్‌పి లేజర్ జెట్ టాంక్ ఎంఎఫ్‌డి 1005 ప్రింటర్ బహుకరించారు. ఈ సందర్భంగా పేరెంట్స్ కమిటీ, విద్యార్థులు, ఉపాధ్యాయులు వారికి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. సభకు పాఠశాల కమిటీ ఛైర్మన్ వడ్డూరి సుధారాణి అధ్యక్షత వహించారు. కార్యక్రమంలో సర్పంచి ముత్తిరెడ్డి జయరామయ్య, గ్రామ పెద్దలు దూళిపాళ్ల పుల్లారావు పాల్గొన్నారు.

ప్రజాశక్తి 5
శనివారం 4 నవంబర్ 2023

ప్రజా రక్షణ భేరి

బస్సుయాత్రను జయప్రదం చేయాలి

- నాగులుప్పలపాడును కరువు మండలంగా ప్రకటించాలి
- సాగర్ నుంచి 2టిఎంసి సిల నీటిని విడుదల చేయాలి
- సిపిఎం జిల్లా నాయకులు షేక్‌మాబు, జె. జయంతిబాబు


వాల్‌పోస్టర్ ను ఆవిష్కరిస్తున్న నాయకులు

ప్రజాశక్తి-నాగులుప్పలపాడు

సిపిఎం ఆధ్వర్యంలో చేపట్టిన ప్రజారక్షణ భేరి బస్సుయాత్ర 7న సంతనూతలపాడు నియోజకవర్గంలో పర్యటించున్నట్లు సిపిఎం జిల్లా నాయకులు జె. జయంతిబాబు ,ఎస్‌కె. మాబు తెలిపారు. ప్రజలందరూ పాల్గొని బస్సు యాత్రను జయప్రదం చేయాలని కోరారు. ప్రజారక్షణ భేరి బస్సు యాత్ర సంబంధించిన వాల్ పోస్టర్‌ను శుక్రవారం ఆవిష్కరించారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ మోడీ ఆదేశాలను రాష్ట్రంలో ముఖ్యమంత్రి జగన్‌పాటిస్తున్నట్లు తెలిపారు. మోడీ, జగన్ కలిసి ప్రజల సొమ్మును నొక్కేస్తారని విమర్శించారు పదేళ్ళ మోడీ పాలనలో ఒక్క ప్రాజెక్టు అన్న కట్టారా అని ప్రశ్నించారు. ఒక్కరికీ ఉద్యోగ అవకాశం కల్పించిన దాఖలాలు లేవన్నారు. అలాంటి మోడీ ప్రభుత్వాన్ని వైసిపి, టిడిపి, జనసేన పార్టీలు ఎందుకు బలపరుస్తున్నాయో సమాధానం చెప్పాలన్నారు. ఖరీఫ్ సీజన్‌లో మండల రైతులు సాగు చేసిన పంటలు నీరు లేక ఎండి పోతున్నాయని తెలిపారు. రబీ సాగు ప్రశ్నార్ధకంగా మారిందన్నారు. దీంతో రైతులు,కూలీలు అనేక ఇబ్బందులకు గురవుతున్నట్లు తెలిపారు. ఈ నేపథ్యంలో నాగులుప్పలపాడును కరువు మండలంగా ప్రకటించి రైతులను ఆదుకోవాలని డిమాండ్ చేశారు. సాగర్ నుంచి 2 టిఎంసిల నీటిని విడుదల చేసి ఎండుతున్న పంటలను కాపాడాలన్నారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అవలంబిస్తున్న ప్రజావ్యతిరేక విదానాలను నిరసిస్తూ సిపిఎం ప్రజారక్షణ భేరి బస్సుయాత్ర చేపట్టిందన్నారు. ఈ యాత్ర ముగింపు సందర్భంగా ఈనెల 15న హైదరాబాదులో బహిరంగ సభ నిర్వహిస్తున్నట్లు తెలిపారు బహి రంగసభలో ప్రజలు, రైతులు పాల్గొని జయప్రదం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో సిపిఎం మండల కార్యదర్శి టి.శ్రీకాంత్ ,జి.బసవపున్నయ్య, ఎన్.రామారావు పాల్గొన్నారు.

ఓటును సరిచూసుకోవాలి

డిప్యూటీ కలెక్టర్ నారదముని

మాట్లాడుతున్న డిప్యూటీ కలెక్టర్ నారదముని

ప్రజాశక్తి-టంగుటూరు

ప్రతి ఒక్కరూ తమ ఓటు ఉందో లేదో ఓటరు జాబితాలో పరిశీలించు కోవాలని స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ బి.నారదమని సూచించారు. స్థానిక మండలపరిషత్ కార్యాలయంలో బిఎల్‌ఒలతో శుక్రవారం సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా నారదముని మాట్లాడుతూ ఈనెల 4,5 తేదీల్లో ఓటరు జాబితా స్పెషల్ క్యాంపెయిన్ డే నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఓటర్లందరూ తమ కుటుంబ సభ్యులు పేర్లు అన్నీ జాబితాలో సరిగా ఉన్నాయా లేవో సరిచూసుకోవాలన్నారు. ఎన్నికల కమిషన్ నియమ, నిబంధనలపై బిఎల్‌ఒలకు అధికారులు అనేక సూచనలు చేశారు. ఎన్నికల కమిషన్ నిబంధనలను పకడ్బందీగా పాటించాలని చెబుతున్నప్పటికీ కొందరు బిఎల్‌ఒలు నిర్లక్ష్యం వహిస్తున్నారని తెలిపారు. ఇలాగే కొనసాగితే వారిపై చర్యలు తప్పవని హెచ్చరించారు. ఇప్పటికే ఇంటింటీ సర్వే ప్రక్రియ పూర్తయినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో తహశీల్దారు కొల్లిబోయిన సంజీవరావు, ఉప తహశీల్దారు జె శ్రీనాథ్, బిఎల్‌ఒలు పాల్గొన్నారు.

వైసిపికి చరమగీతం పాడాలి : స్వామి

ఇంటింటి ప్రచారంలో ఎమ్మెల్యే స్వామి

ప్రజాశక్తి-కొండపి

వైసిపి పాలనకు చరమగీతం పాడాలని కొండపి ఎమ్మెల్యే డాక్టర్ డోలా శ్రీ బాలవీరాంజనేయస్వామి తెలిపారు. మండల కేంద్రమైన కొండపిలో బాబు షూర్యిటీ భవిష్యత్తుకు కార్యక్రమాన్ని శుక్రవారం నిర్వహించారు. ఈ సందర్భంగా స్థానిక గాంధీబొమ్మ సెంటర్, జెండా చెట్టు సెంటర్, ఎన్‌టిఆర్ సెంటర్‌లో ఇంటింటి ప్రచారం నిర్వహించారు. టిడిపి ప్రభుత్వం హయంలో చేపట్టిన అభివృద్ధి గురించి ప్రజలకు వివరించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ రాష్ట్రంలో చీప్ లిక్కర్ ఏరులై పారుతుందన్నారు. ఈ కార్యక్రమంలో టిడిపి మండల అధ్యక్షుడు బొడ్డపాటి యలమంద నాయుడు, నాయకులు బి.సోమయ్య, ఎన్. సుబ్బరామయ్య, దేపూరి సుబ్బారావు, వసంతరావు, రావిపాటి సీతమ్మ , టిడిపి యూత్ మండల అధ్యక్షుడు కాలేషా, మండల మహిళా అధ్యక్షురాలు బొద్దులూరి ప్రసన్నలక్ష్మి, వై.పెద్దోడు, దేపూరి మస్తాన్, నేతి రవికుమార్, బి.అనిల్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

చినుకు జాడ లేక.. నారు కొనేవారు రాక..

- వర్షాభావంతో పొగనారు రైతులు కుదేలు
- నారు అమ్ముడు పోక అవస్థలు
- ధర అంతంతమాత్రమే

కొనేవారే లేక పొలంలో ఉన్న నారు

ప్రజాశక్తి-టంగుటూరు

పొగనారు సాగు చేసిన రైతులకు చినుకు గ్రహణం పట్టింది. గత రెండు రోజులుగా అక్కడక్కడా చిరు జల్లులు పడ్డాయి. చిరుజల్లుల వల్ల రైతులకు ఏమాత్రం ప్రయోజనం కలగలేదు. అదును దగ్గర పడుతుండడంతో రైతులు పొగనాట్లు ఉపక్రమించారు. నారు సాగు చేసినా.. చినుకు జాడ లేకపోవడంతో రైతులు తీవ్ర నిరాశ నిస్పృహలకు లోనవుతున్నారు. ఎకరా పొగనారుకు రూ.3 లక్షల వరకు ఖర్చు అవుతుందని రైతులు చెబుతున్నారు. పొలం కౌలు, దుక్కి దున్నకం, విత్తనాలు కొనుగోలు, నీరు పెట్టే స్ప్రింక్లరు తదితర ఖర్చులు అన్నీ కలిపి ఎకరానికి 1.5 లక్షల మేర ఖర్చు అవుతుందన్నారు. కూలీలకే మరో రూ.1.50 లక్షలు ఖర్చవుతుందని రైతులు చెబుతున్నారు. ఎకరా పొగనారు సాగుకు ఇంత ఖర్చు అవుతుంటే అంతా సానుకూలంగా ఉండి ప్రకతి సహకరిస్తే ఎకరా సాగుకు 300 మూటలు దిగుబడి వస్తుంది. పొగనారు మూట ధర ప్రస్తుతం వెయ్యి రూపాయలు పలుకుతుంది. ఈ లెక్కన పొగనారు సాగుతో కేవలం పెట్టుబడి ఖర్చులు మాత్రమే అర కొరగా వస్తాయంటున్నారు. పొగనారు ధర పెరిగితే తప్ప తమకేమీ ఫలితం లేదని రైతులు చెబుతున్నారు. గత ఏడాది డిసెంబర్ నెలలో పొగనారు మూట ధర రూ. 2,500 వరకు పలికింది. తొలి విడత సాగు కావడంతో పొగనారు ధర ఆశాజనకంగా లేదని రైతుల అభిప్రాయంగా ఉంది. వర్షాభావంతో నారు నాణ్యత కూడా తగ్గినట్లు రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

నారు కొనేవారే లేరు...

మొలకలపల్లి కోటు, పొగనారు రైతు, సూరారెడ్డిపాలెం.

ఐదు ఎకరాలలో పొగనారు సాగు చేసా. ప్రస్తుతం వర్షం లేకపోవడంతో నారు పీకలేదు. సాగు ఖర్చులు బాగా పెరిగాయి. ధర మాత్రం ఆశాజనకంగా లేదు. పొగనారు మూట ధర కేవలం రూ. 1000 పలుకుతోంది. దీంతో కేవలం పెట్టుబడికే సరిపోయేలా ఉంది. ప్రకతి సహకరిస్తేనే ఇదైనా వచ్చేది.. ఏదైనా విపత్తు జరిగితే నష్టపోవాల్సి వచ్చేది.

జనం కోసం జనార్ధన్

నేడు ఉలిచిలో ప్రారంభం

ప్రజాశక్తి - ఒంగోలు కలెక్టరేట్

జనం కోసం జనార్ధన్, బాబు ష్యూరిటీ, భవిష్యత్తుకి గ్యారెంటీ పేరుతో రెండు నెలలు పాటు జనం మధ్య లోకి టిడిపి రాష్ట్ర ఉపాధ్యక్షుడు, మాజీ ఎమ్మెల్యే దామచర్ల జనార్ధన్ వెళ్లనున్నారు. ఒంగోలు మండలం ఉలిచి గ్రామంలో శనివారం ఈ కార్యక్రమం ప్రారంభం కానుంది. ప్రజల సమస్యలు తెలుసుకొని, రాష్ట్రంలోని అరాచక పాలనను ప్రజలకు వివరించనున్నారు. టిడిపి మినీ మ్యానిఫెస్టోను ప్రజలోకి తీసుకెళ్ళి గత ఐదేళ్ళ కాలంలో అభివద్ధికి నోచని ఒంగోలు నియోజకవర్గాన్ని మరింత అభివద్ధి పథంలో నడపటానికి దామచర్ల జనార్ధన్‌రావు ప్రజల మధ్యకు వెళ్ళనున్నారు. ఉలిచి గ్రామంలో ఉదయం 10.30 గంటలకు కార్యక్రమం ప్రారంభం కానుంది. ఈ కార్యక్రమంలో నియోజకవర్గ ప్రజలు, టిడిపి నాయకులు కార్యకర్తలు పాల్గొని జయప్రదం చేయాలని టిడిపి ఒంగోలు నియోజకవర్గ నేతలు కోరారు.

పరీక్షా కేంద్రలో పరిశీలిస్తున్న ఎంఇఒలు శివాజీ,వెంకటేశ్వర్లు

అచీవ్‌మెంట్ సర్వే ప్రశాంతం

ప్రజాశక్తి-చీమకుర్తి

స్టేట్ ఎడ్యుషనల్ అచీవ్‌మెంట్ సర్వే (ఎస్ఎఎస్) ప్రశాంతంగా ముగిసింది. మండల పరిధిలోని 39 ప్రభుత్వ,ప్రైవేటు ప్రాథమిక, యుపి,ఉన్నత పాఠశాలల్లో సర్వే పరీక్షలు నిర్వహించారు. 1,274 మంది పరీక్షలు రాశారు. 361 మంది మూడవ తరగతి విద్యార్ధులు ,451 మంది ఆరవ తరగతి విద్యార్ధులు, 462 మంది తొమ్మిదవ తరగతి విద్యార్థులు పరీక్షలకు హాజరయ్యారు. ఒంగోలు ఆర్‌జియుకెటి ట్రిపుల్ ఐటి విద్యార్థులు 60 మంది ఫీల్డు ఇన్వేష్టిగేటర్స్‌గా విధులు నిర్వహించారు. ఎంఇఒలు వెంకటేశ్వర్లు, కొల్లా శివాజీ ఆధ్వర్యంలో పరీక్షలు కట్టుదిట్టంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఎఎంఒ రమేష్ పలు పాఠశాలలను సందర్శించారు.

నివాళులర్పిస్తున్న కాలం సుబ్బారావు

కోటేశ్వరికి నివాళి

ప్రజాశక్తి-చీమకుర్తి

మండల పరిధిలోని ఆర్‌ఎల్‌పురం అంగన్‌వాడీ కేంద్రం కార్యకర్త మద్దుమాల కోటేశ్వరి(42) అనారోగ్యంతో శుక్రవారం మృతి చెందింది. కోటేశ్వరి భౌతిక కాయాన్ని సిఐటియు జిల్లా అధ్యక్షుడు కాలం సుబ్బారావు, మండల కార్యదర్శి పల్లాపల్లి ఆంజనేయులు సందర్శించి నివాళులర్పించారు. కుటుంబ సభ్యులను పరామర్శించారు. ఈ సందర్భంగా కాలం సుబ్బారావు మాట్లాడుతూ 24 ఏళ్లుగా అంగన్‌వాడీ కార్యకర్తగా పనిచేస్తూ అనారోగ్యంతో మద్దుమాల కోటేశ్వరి మృతి చెందడం బాధాకరమని తెలిపారు. మృతురాలి కుటుంబానికి ప్రభుత్వం నుంచి ఎలాంటి బెనిఫిట్స్ లేకపోవడం అన్యాయమన్నారు. ప్రభుత్వం స్పందించి కోటేశ్వరి కుటుంబాన్ని ఆదుకోవాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సిఐటియు నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

7న జిల్లాకు బస్సు యాత్ర

(మొదటిపేజీ తరువాయి)

పాలేటిపల్లి, సంగమేశ్వర ప్రాజెక్టు నిర్మాణం చేపట్టాలని, ఇంకా గుండ్లకమ్మ ప్రాజెక్టు మరమ్మతులతో పాటు అసంపూర్తిగా ఆగిన ప్రాజెక్టులను పూర్తి చేయాలని సిపిఎం డిమాండ్ చేసింది. బస్సుయాత్రలోనూ ఈ డిమాండ్లను ఎజెండాగా తీసుకున్నారు. ఇప్పుడు కరువు కూడా వచ్చింది. ఖరీఫ్‌లో పంటలన్నీ దెబ్బతిన్నాయి. కరువు సహాయక చర్యలు కూడా చేపట్టలేదు. కరువు జిల్లాల జాబితాలో జిల్లాల నుంచి ఒక్క మండలం కూడా గుర్తించలేదు. పాలకపక్ష ప్రజాప్రతినిధులకు పట్టలేదు. మంత్రి ఆదిమూలపు సురేష్ కూడా కరువుపై దృష్టి సారించలేదు. జనం ఎజెండాలను వదిలేసి వైసిపి, తెలుగుదేశం ఇప్పుడు పూర్తిగా ఎన్నికలపైనే దృష్టి సారించాయి. ఎన్నికలే ఎజెండాగా ముందుకు సాగుతున్నాయి. సిపిఎం మాత్రం ప్రజాసమస్యలపై ప్రజారక్షణభేరి పేరుతో ఆందోళన కార్యక్రమాలు చేపట్టింది. బస్సుయాత్రలను జయప్రదం చేయాలని సిపిఎం జిల్లా కార్యదర్శి సయ్యద్ హనీఫ్ కోరారు. నవంబరు 15న విజయవాడలో జరిగే బహిరంగసభకు పార్టీ వర్గాలు సన్నాహాల్లో ఉన్నాయి.

ఫీజర్ బాక్స్‌కు 'కాటూరి' విరాళం

ప్రజాశక్తి-పొదిలి

పొదిలిలో నూతనంగా ఏర్పాటు చేసిన మానవత స్వచ్ఛంద సేవా సంస్థకు ఫీజర్ బాక్స్ కొనుగోలుకు సంస్థ డైరెక్టర్, మాజీ జడ్‌పిటిసి కాటూరి వెంకట నారాయణ బాబు శుక్రవారం విరాళం అందించారు. చెక్‌ను మానవత సంస్థ అధ్యక్షుడు కల్లం సుబ్బారెడ్డికి అందించారు. ప్రజాసేవలో సంస్థ ముందడుగు వేయాలని ఆయన ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో చైర్మన్ మువ్వల పార్థసారథి, కన్వీనర్ కాకునూరి యల్లమందారెడ్డి, కార్యదర్శి తానికొండ వెంకట్రావు, ఉపాధ్యక్షుడు బండి అశోక్, సామంతపూడి నాగేశ్వరరావు, యర్రం వెంకటేశ్వర రెడ్డి, గోపి పాల్గొన్నారు.

వివాదాస్పద స్థలం పరిశీలన

ప్రజాశక్తి-దర్శి

స్థానిక కురిచేడు రోడ్డులో సర్వేనంబరు 206/5లోని స్థలం విషయంలో గత కొంత కాలంగా అనుమోలు మస్తాన్, హసన్ మధ్య వివాదం నెలకొంది. కోర్టు పరిధిలో ఉంది. తనకు న్యాయం చేయాలని హసన్ కనిగిరి ఆర్‌డిఒకు దరఖాస్తు చేసుకున్నారు. అందులో భాగంగా ఆర్‌డిఒ ఇర్విన్ శుక్రవారం ఆ స్థలాన్ని పరిశీలించారు. అనంతరం సబ్ రిజిస్ట్రార్‌ను తహశీల్దారు కార్యాలయానికి పిలిపించి ఆస్థలానికి సంబంధించిన వివరాలను అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో తహశీల్దారు వెంకటేశ్వర్లు, సర్వేయర్ కోటంరాజు, విఆర్ఒ శ్రీనివాసరావు, స్థల వివాదంలోని ఇరువర్గాల వారు తదితరులు పాల్గొన్నారు.

ట్రాఫిక్ నిబంధనలు పాటించాలి

ప్రజాశక్తి-కనిగిరి

రోడ్డు ప్రమాదాల నివారణకు ట్రాఫిక్ నిబంధనలు తప్పనిసరిగా పాటించాలని కనిగిరి ఇన్‌ఛార్జి ఎస్ఐ మాధవరావు తెలిపారు. కనిగిరి మున్సిపాలిటీ పరిధిలోని మాగుంట సుబ్బరామిరెడ్డి సర్కిల్ వద్ద వాహన చోదకులకు రోడ్డు ప్రమాదాలు, ట్రాఫిక్ నిబంధనలపై శుక్రవారం రాత్రి అవగాహన కల్పించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నిబంధనలను పాటించకుండా వాహనాలు నడపడం వల్ల రోడ్డు ప్రమాదం బారినపడి ప్రాణాలు కోల్పోతే వారి కుటుంబం రోడ్డున పడతాయని గుర్తుంచుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో పోలీస్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

మద్దిశెట్టి రవీంద్రకు సన్మానం

ప్రజాశక్తి-దర్శి

తాళ్లూరు మండలం మన్నేపల్లి సహకార సంఘం అధ్యక్షుడిగా తురకపాలేనికి చెందిన కుమ్మిత జయరామిరెడ్డి నిమితులయ్యారు. ఈ సందర్భంగా ఆయన మద్దిశెట్టి రవీంద్ర, తాళ్లూరు జడ్‌పిటిసి మారం వెంకటరెడ్డిని ఘనంగా సన్మానించారు. త్వరలో తాను చైర్మన్‌గా ప్రమాణ స్వీకారం చేస్తానన్నారు. రైతులకు అన్ని విధాలుగా సేవలు అందిస్తానని జయరామిరెడ్డి తెలిపారు. ఈ కార్యక్రమంలో యలమందారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

రైతు ఉత్పత్తిదారుల సంఘాలతో ప్రయోజనం

ఆత్మ పీడీ అన్నపూర్ణమ్మ

ప్రజాశక్తి - టంగుటూరు

రైతు ఉత్పత్తిదారుల సంఘాలతో అనేక ప్రయోజనాలు ఉన్నట్లు ఆత్మ ప్రాజెక్టు డైరెక్టర్, జిల్లా వనరుల కేంద్రం కోఆర్డినేటర్ కె,అన్నపూర్ణ తెలిపారు. మండల పరిధిలోని కందులూరు రైతు భరోసా కేంద్రం వద్ద రైతు ఉత్పత్తిదారుల సంఘాల ఏర్పాటు, వాటి ప్రయోజనాలపై రైతులతో చర్చించారు. అనంతరం అన్నపూర్ణమ్మ మాట్లాడుతూ పంటలలో చేపట్టాల్సిన సమగ్ర యజమాన్య పద్ధతులైన విత్తన శుద్ధి, జీవన ఎరువుల వినియోగంపై రైతులకు వివరించారు. జిల్లా వనరుల కేంద్రం వ్యవసాయ శాఖ అధికారులు వీరగంధం వెంకట శేషమ్మ, శైలజారాణి మాట్లాడుతూ వరి, మినుము, శనగ, పొగాకు, మిరప పంటలలో చేపట్టాల్సిన యాజమాన్య పద్ధతులపై రైతులకు అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచి పసుమర్తి ఈశ్వరమ్మ, మండల ఎఒ జి. స్వర్ణలత, ఉద్యానవన శాఖ అధికారి తేజ, వ్యవసాయ విస్తరణ అధికారి వెంకటేశ్వర్లు, వ్యవసాయ సహాయకులు సుజాత, పాల్గొన్నారు. **నాగులుప్పలపాడు :** రైతు ఉత్పత్తి దారుల సంఘాల్లోని రైతులకు పంటల సాగుపై జిల్లా వనరుల కేంద్రం ఆధ్వర్యంలో శుక్రవారం శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆత్మ పీడీ, జిల్లా వనరుల కేంద్రం సయన్వయకర్త కె.అన్నపూర్ణమ్మ మాట్లాడుతూ పంటల సాగులో రైతులు చేపట్టాల్సిన సమగ్ర యాజమాన్య పద్ధతులపై అవగాహన కల్పించారు. స్థానిక వెంకట్రావు మాట్లాడుతూ రైతు ఉత్పత్తి దారు సంఘాల ఏర్పాటు ప్రయోజనాల గురించి వివరించారు జిల్లా వనరుల కేంద్రం ఎఒ శైలజ రాణి మాట్లాడుతూ రైతులకు వాట్సాప్ గ్రూపుల ద్వారా సాంకేతిక సమాచారాన్ని తెలియజేస్తున్నట్లు తెలిపారు. జిల్లా వనరుల కేంద్రం వ్యవసాయ శాఖ అధికారి వీరగంధం వెంకట శేషమ్మ మాట్లాడుతూ వరి, మినుము,శనగ పంటలను ఆశించే పురుగులు, తెగుళ్ల నివారణపై అవగాహన కల్పించారు. ఈకార్యక్రమంలో గ్రామ వ్యవసాయ సహాయకులు శ్రీలక్ష్మి, రైతులు పాల్గొన్నారు.

నాగులుప్పలపాడులో మాట్లాడుతున్న ఆత్మపీడీ అన్నపూర్ణమ్మ

పరిసరాలను పరిశుభ్రంగా ఉంచాలి

ప్రజాశక్తి-కనిగిరి

దోమలు వ్యాప్తిని నిరోధించేందుకు ఇంటింటికీ వెళ్లి ఫ్రైడే కార్యక్రమాన్ని నిరంతరం పాటించాల్సిన అవసర ముందని కనిగిరి మున్సిపల్ చైర్మన్ షేక్ అబ్దుల్ గఫార్ అన్నారు. 20వ వార్డు ఇందిరా కాలనీలో సచివాలయఆరోగ్య సిబ్బంది ఫ్రైడే-డ్రైడే కార్యక్రమాన్ని శుక్రవారం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో షేక్ అబ్దుల్ గఫార్ పాల్గొని పలు గృహాలను సందర్శించి దోమలు వ్యాప్తి చెందకుండా ఉండేందుకు ప్రజలకు అవగాహన కల్పించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ప్రతిఒక్కరూ తమ ఇంటి పరిసరాల్లో మురుగు నీరు నిల్వ లేకుండా చూచుకోవాలన్నారు. .ఈ కార్యక్రమంలో మున్సిపల్ ఎఒ కోటేశ్వరరావు, కౌన్సిలర్ దీప మున్సిపల్ కార్మికులు, సచివాలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

వాలంటీర్ల వ్యవస్థతో పేదలకు ఉపయోగం

వరికూటి అశోక్ బాబు

ప్రజాశక్తి-టంగుటూరు

వాలంటీర్ల వ్యవస్థతో పేదలకు ఎంతో ఉపయోగమని వైసిపి కొండపి నియోజకవర్గ ఇన్‌ఛార్జి వరికూటి అశోక్ బాబు తెలిపారు. స్థానిక కొండపి రోడ్డులోని వైసిపి కార్యాలయంలో జరుగుమల్లి మండల నాయకులు, కార్యకర్తలతో రాష్ట్రానికి జగనే ఎందుకు కావాలి అనే కార్యక్రమం శుక్రవారం నిర్వహించారు. ఈ సందర్భంగా అశోక్ బాబు మాట్లాడుతూ జగనన్న సంక్షేమ పథకాలన్నీ పార్టీలకతీతంగా ప్రతి ఒక్కరికీ నేరుగా అందుతున్నాయన్నారు. 'గడప గడపకూ ప్రభుత్వం' కార్యక్రమంలో భాగంగా తాను కొండపి నియోజకవర్గంలో ఒక లక్షా మూడు వేల గడపలను సందర్శించినట్లు తెలిపారు. సంక్షేమ పథకాలన్నీ ప్రజలకు పారదర్శకంగా చేరాలంటే మళ్ళీ జగనే రాష్ట్రానికి కావాలని అశోక్ బాబు ఉద్ఘాటించారు. చిన్న చిన్న మనస్పర్ధలన్నింటినీ పక్కన పెట్టి ఈ దఫా కొండపి నియోజకవర్గంలో వైసిపి జెండాను ఎగుర వేయాలన్నారు. పనిచేయాలని అశోక్ బాబు కార్యకర్తలకు దిశా నిర్దేశం చేశారు. అందుకు అందరూ సమిష్టిగా పనిచేయాలన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర ఎంబిసి కార్పొరేషన్ డైరెక్టర్ పుట్టా వెంకట్రావు, జెసిఎస్ మండల కన్వీనర్ చింతపల్లి హరిబాబు, జరుగుమల్లి మండల వైసిపి అధ్యక్షుడు బత్తిన మదన మనోహరరావు, దుంపా అనిల్‌కుమార్ రెడ్డి, వైసిపి నాయకులు, కార్యకర్తలు, వాలంటీర్లు పాల్గొన్నారు.

మాట్లాడుతున్న వరికూటి అశోక్ బాబు

కొండపి : ప్రతి పేదవాడు సంతోషంగా ఉండాలంటే ముఖ్యమంత్రిగా జగన్‌మోహన్‌రెడ్డి ఉండాలని వైసిపి కొండపి నియోజక వర్గ ఇన్‌ఛార్జి వరికూటి అశోక్‌బాబు తెలిపారు. కొండపిలోని గుడిపల్లి చందు కల్యాణమండపంలో రాష్ట్రానికి జగనే ఎందుకు కావాలి అనే కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా వరికూటి అశోక్‌బాబు మాట్లాడుతూ అశోక్‌బాబు ముఖ్యమంత్రి జగన్ రాష్ట్రాభివృద్ధికి నిరంతం కృషి చేస్తున్నట్లు తెలిపారు. అయినప్పటికీ టిడిపి నేతలు జగన్‌పై బురదజల్లడమే పనిగా పెట్టుకున్నారని విమర్శించారు. ఈ కార్యక్రమంలో వైసిపి మండల అధ్యక్షుడు ఆరికట్ల కోటిలింగయ్య, జెసిఎస్ మండల కన్వీనర్ గొట్టిపాటి మురళి, వైసిపి రాష్ట్ర సహాయ కార్యదర్శి డాకా పిచ్చిరెడ్డి, పెదకండ్లగుంట సర్పంచి భువనగిరి సత్యనారాయణ, వైసిపి జిల్లా ప్రచార కమిటీ అధ్యక్షుడు అద్యక్షులు చింతపల్లి హరిబాబు, వైసిపి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

కార్యచరణ కమిటీ సమావేశం

కొత్తపట్నం: మండల ప్రజా పరిషత్ కార్యక్రమంలో ఎంపిపి లంకపోతు అంజిరెడ్డి అధ్యక్షతన కార్యచరణ సమావేశాలు శుక్రవారం నిర్వహించారు. సహజవనరుల యజమాన్య కార్యచరణ కమిటీ సమావేశం ఎంపిపి అధ్యక్షతన నిర్వహించారు. ఈ సందర్భంగా మండల వ్యవసా యశాఖ అధికారి మాట్లాడుతూ రైతులందరూ తప్పక ఈ క్రాప్ చేయించుకోవాలన్నారు.ఈ క్రాప్ నమోదు చేయించుకున్న రైతులకే పంట బీమా, పంట నష్టపరిహారం , జీరో వడ్డీ, పంట రుణాలు తదితర పథకాలు వరిస్తాయని తెలిపారు. ఎంపిపి అంజిరెడ్డి మాట్లాడుతూ ఈ పథకాల గురించి ఎంపిటిసిలు, సర్పంచులకు తెలియజేయాలన్నారు. పంచాయతీ రాజ్, ఆర్‌డబ్ల్యుఎస్ ఎఇలు మాట్లాడుతూ సర్పంచులు సచివాలయ భవనాలు, రైతు భరోసా భవన కేంద్రాలు, హెల్త్ క్లినిక్ భవనాలను పురోగతిపై దృష్టి సారించాలన్నారు. మానవ వనరుల యాజమాన్య కార్యాచణ కమిటీపై కొత్తపట్నం ప్రాథమిక ఆర్యోగ కేంద్రం వైద్యాధికారి మాట్లాడుతూ ప్రస్తుతం వివిధ రకాల వైద్య పరీక్షలు వైద్యశాలలలో ఉచితంగా అందుబాటులో ఉన్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా వ్యవసాయ సలహా మండలి చైర్మన్ ఆళ్ల రవీందర్‌రెడ్డి , మండల ఉపాధ్యక్షులు శెట్టి కోటేశ్వరమ్మ ,తాతా ఉమామహేశ్వరి, ఎంపిటిసిలు మిట్నసల శాంతారావు ,పురిణి వెంకట్రావు , చలంచర్ల తిరుపతమ్మ , కో ఆప్షన్ మెంబర్ షేక్ బాజీ , ఇఒఆర్‌డి బాల చెన్నయ్య, ఎఒ నరేంద్ర దేవ , పంచాయతీరాజ్ ఎఒ శేషగిరి రావు , వెటర్నరీ వైద్యురాలు డాక్టర్ ఆశా , డాక్టర్ అనూష , మత్స్యశాఖ ఎఫ్‌డిఒ ఆశా, డాక్టర్ వైష్ణవి , ఎంఇఒ పద్మావతి తదితరులు పాల్గొన్నారు.

మహాసభలను జయప్రదం చేయండి

గొర్రెలు, మేకల పెంపకదారుల సంఘం

ప్రజాశక్తి-సంతనూతలపాడు

సంతనూతలపాడులోని సుందరయ్య భవనంలో గొర్రెలు, మేకల పెంపకదాదరుల సంఘం ఐదవ మండల మహాసభలు ఈనెల 5న నిర్వహిస్తున్నట్లు ఆ సంఘం మండల కమిటీ తెలిపింది. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ మహాసభలను జయప్రదం కోసం గత వారం రోజులుగా సంతనూతలపాడు , మైనంపాడు ,లక్ష్మీపురం, బోడపాడు ,గుడిపాడు, ఎనికపాడు ,గుమ్మలంపాడు, మాచవరం, చిలకపాడు గ్రామాల్లో నాయకులు పర్యటించి కరపత్ర ప్రచారం నిర్వహించినట్లు తెలిపారు. గ్రూపు మీటింగ్స్ నిర్వహించామన్నారు. వైసిపి ప్రభుత్వం అధికారంలోకి వచ్చి నాలుగేళ్లు పూర్తయినప్పటికీ మేకలు, గొర్రెల కాపర్లకు చేసింది ఏమీ లేదని తెలిపారు. వత్తి అభివృద్ధి కోసం ఇచ్చిన ఏ ఒక్క హామీ అమలు చేయలేదని మండిపడ్డారు. పెంపకం దారుల కోసం కేటాయించిన నిధులను పక్కదారి పట్టించినట్లు తెలిపారు. పెంపకం దారులకు ఎంతో కొంత ఉపయోగపడే పథకాలను రద్దు ప్రభుత్వం రద్దు చేసినట్లు తెలిపారు. పెంపకం దారులను చైతన్యవంతం చేసేందుకుచ వత్తి రక్షణ,వత్తి దారుల సంక్షేమం కోసం చర్యలు తీసుకోవాలని రాష్ట్ర ప్రభుత్వంపై ఒత్తిడి పెంచేందుకు ఈ మహాసభలు నిర్వహించారు. మండల పరిధిలోని గొర్రెలు, మేకల పెంపకం దారులు అధిక సంఖ్యలో హాజరై మహాసభలను జయప్రదం చేయాలని ఎపి గొర్రెలు మేకల పెంపకం దారుల సంఘం మండల కమిటీ తరపున విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో సంఘం రాష్ట్ర కార్యదర్శి కిలారి పెద్దబ్బాయి, జిలా కార్యదర్శి తోట తిరుపతిరావు, మండల కార్యదర్శి కొండ్రజు జయరాం, ప్రజాసంఘాల నాయకులు, బంకా సుబ్బారావు, గుండవరపు సుబ్బారావు, నెరుసుల వెంకటేశ్వర్లు, జనార్ధన్, కిలారి వెంకటేశ్వర్లు, నరసింహారావు పాల్గొన్నారు.

పెంపకం దారులతో మాట్లాడుతున్న నాయకులు

ప్రజాశక్తి
7
శనివారం 04 నవంబర్ 2023

స్పందనకు అర్జీల వెల్లువ

- కలెక్టర్‌కు విన్నపం
- పంగులూరులో కదిలొచ్చిన ప్రజలు

కలెక్టర్ రంజిత్ బాషాకు సమస్యలు చెప్పుకుంటున్న ప్రజలు

ప్రజాశక్తి - పంగులూరు

"సార్ నా భర్త బండి సుబ్బారెడ్డి 1996లో జరిగిన ఫ్యాక్షన్ గొడవల్లో చనిపోయాడు. మా కుటుంబానికి ఉన్న 38ఎకరాల పొలం, మా బావ బండి వెంకటేశ్వరరెడ్డి కిందే ఉంది. విడగొట్టి నా భాగం పొలం నాకు ఇవ్వమని ఏళ్లతరబడి తిరుగుతున్న, అధికారులు స్పందించడం లేదు" అని రేణింగవరంకు చెందిన బండి రవణమ్మ ఫిర్యాదు చేసింది. తాతల కాలం నుండి మాకు సంక్రమించిన సర్వే నెంబరు 294లోని 88సెంట్ల భూమిని ఐదేళ్ల క్రితం మా గ్రామానికి చెందిన వేరే వ్యక్తి పేరుతో ఆన్లైన్ చేశారు." నా భూమిని నా పేరుతోనే ఆన్లైన్ చేయమని 5ఏళ్ల నుంచి తిరుగుతున్న. ఇంతవరకు అధికారులు చేయలేదని" కొండమూరుకు చెందిన భీమనాదం వెంకటరమణారెడ్డి ఫిర్యాదు చేశాడు. ఇలా ఒకటి కాదు రెండు కాదు 255అర్జీలు కలెక్టర్ రంజిత్ భాషకు అందించారు. స్థానిక టిటిడి కళ్యాణ మండపంలో శుక్రవారం జగనన్నకు చెబుదాం ప్రత్యేక స్పందన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి జిల్లా కలెక్టర్ రంజిత్ భాష, జాయింట్ కలెక్టర్ సిహెచ్ శ్రీధర్‌తో పాటు, జిల్లా స్థాయి అధికారులు, మండలంలోని అధికారులు హాజరయ్యారు. మండలంలోని బైటమంజులూరు గ్రామ ప్రజలు మండల కేంద్రానికి రావాలంటే జాతీయ రహదారిపై సర్వీసు రోడ్డు లేక పోవడం, డివైడర్ కటింగ్ లేకపోవడం వలన, రాంగ్ రోడ్డులో రావాల్సి వస్తుందని, దీనివల్ల ప్రమాదాలు జరుగు తున్నాయని బట్రాజు కార్పొరేషన్ రాష్ట్ర డైరెక్టర్ చక్రవరం జ్యోతి, వైసీపీ బీసీ సెల్ మండల కన్వీనర్ చక్రవరం భాస్కరరాజు తెలిపారు. ఫ్లోరిన్ ఎక్కువ ఉండటం వలన మోకాళ్ళ నొప్పులు, కీళ్ల నొప్పులతో బాధపడుతున్నారని, ప్రభుత్వం ఆర్వో ప్లాంట్ మంజూరు చేయాలని కోరారు. స్మశానానికి మెరక తోలి, ప్రహరీ నిర్మించేందుకు నిధులు మంజూరు చేయాలని కోరారు. తన ఇంటికి వెళ్లాలంటే చుట్టుపక్కల వాళ్ళు దారి ఇవ్వకుండా ఇబ్బంది పెడుతున్నట్లు ఆరికట్లవారిపాలెంకు చెందిన తానికొండ సుధాకర్ తన ఫిర్యాదులో తెలిపారు. గ్రామంలో సుమారు 170మందికి నివాసానికి పనికిరాని చౌడు భూముల్లో స్థలాలు ఇచ్చారని, వాటిని రద్దుచేసి ఇల్లు నిర్మించు కునేందుకు మంచి భూమిలో స్థలాలు ఇవ్వాలని అలవల పాడు ముస్లిం మహిళలు కోరారు. చిలకలూరిపేట ఆర్టీసీ బస్సును రద్దు చేయటంతో ప్రయాణికులు ఇబ్బంది పడుతు న్నారని తెలిపారు. వెంటనే బస్సు పునరుద్ధరిం చాలని కోరారు. అద్దంకి బస్సు కూడా నైట్ అవుట్ ఇంకొల్లు బస్సు వేయాలని పంగులూరుకు చెందిన జాగర్లమూడి సుబ్బారావు వినతి పత్రం ఇచ్చారు. పాఠశాల స్థలం ఆక్రమణల నుండి విడిపించాలని దరఖాస్తు చేస్తే కొలవకుండానే కొలిచినట్లు అధికారులు చూపిస్తున్నారని కొప్పెరపాడు గ్రామస్తులు ఆరోపించారు. ఆ భూమిని కొలిచి చుట్టూ ఫెన్సింగ్ వేస్తే విద్యార్థులు ఆడుకోవడానికి ఉపయోగ పడుతుందని గ్రామానికి చెందిన విద్యార్థుల తల్లిదండ్రులు కోరారు. కొరిశపాడు మండలానికి చెందిన కలికి సత్యనారాయణరెడ్డి అలవలపాడులో గత సంవత్సరం కంది, పత్తి సాగు చేశాడు. పత్తి పంట భీమా రూ.37వేలు రావాల్సి ఉండగా రాలేదని కలెక్టర్‌కు ఫిర్యాదు చేయగా జెడి అబ్దుల్ సత్తార్‌ను, ఎఒ సుబ్బారెడ్డిని పిలిచి భీమా ఎందుకు రాలేదని ప్రశ్నించారు. రిలయన్స్ కంపెనీ వారు ఎప్పుడు ఇస్తామన్నారని కలెక్టర్ ప్రశ్నించారు. ఆగస్టు 31న ముందస్తు సమాచారం లేకుండా ఐదు సార్లు కరెంట్ కట్ చేశారని బైటమంజులూరుకు చెందిన మోజెస్ ఫిర్యాదు చేశారు. దీంతో ఎందుకు విద్యుత్ కట్ చేశారని డిఈని కలెక్టర్ ప్రశ్నించారు. పంటలు ఎండిపోతున్నాయని, వెంటనే రైతులకు నష్టపరిహారం చెల్లించాలని జడ్పిటిసి రాయిని ప్రమీల కోరారు. కలెక్టర్ రంజిత్ భాష మాట్లాడుతూ జగనన్నకు చెబుదాం ప్రత్యేక స్పందన కార్యక్రమానికి 255 అర్జీలు వచ్చాయని తెలిపారు. ఇందు లో ఎక్కువగా భూ సమస్యలు, ఇళ్ల స్థలాల సమస్యలు ఉన్నా యని అన్నారు. గ్రామాల్లో రీ సర్వే జరుగుతున్నందున భూ సమస్యలను పరిష్కరించాలని రెవెన్యూ అధికారులను కోరారు. చీరాల ఆర్డిఓ సరోజినీ, వైసీపీ అద్దంకి ఇంచార్జ్ బాచిన కృష్ణ చైతన్య, మాజీ ఎంఎల్ఎ బాచిన చెంచు గరటయ్య, తహాశీల్దారు పద్మావతి, ఎంపీడీఒ రామాంజనేయులు, ఎంపీపీ తేళ్ళ నాగమ్మ, సర్పంచ్ గుడిపూడి నాగేంద్రమ్మ, జడ్పిటిసి రాయిని ప్రమీల, మండల ఉపాధ్యక్షులు ఎర్రం శ్రీనివాసరెడ్డి, ఎంఈఓ కె నాగభూషణం, మాజీ జెడ్పిటిసి బాచిన చెంచు ప్రసాద్, మండల అభివృద్ధి కమిటీ అధ్యక్షులు రాయని వెంకట సుబ్బారావు, మాజీ ఎంపీపీ జంపానీ రవిబాబు పాల్గొన్నారు.

మహిళలకు స్వీయ రక్షణ అవసరం

ప్రజాశక్తి - అద్దంకి

ప్రస్తుత పరిస్థితుల్లో మహిళలకు స్వీయ రక్షణ ఎంతో అవసరమని కెఆర్‌కె డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ వి మొహనరావు అన్నారు. మహిళా సాధికార సమితి ఆద్వర్యంలో తమ కళాశాలలో టైక్వాండాలో 5రోజుల శిక్షణ నిర్వహిస్తున్నట్లు తెలిపారు. మొదటి రోజు శిక్షణను శుక్రవారం ప్రారంభించారు. బ్లాక్ చైల్డ్, 2వ డాన్ కోచ్‌లో విద్యార్థులకు శిక్షణ ఇచ్చారు. కార్యక్రమంలో టైక్వాండొ కోచ్ టి అంకరాజు, మరియకుమారి, ఝాన్సీ లక్ష్మి, ఎస్ దాస్ పాల్గొన్నారు.

చీరలు పంచుతున్న టిడిపి ఇన్‌ఛార్జి వేగేశన నరేంద్రవర్మ

ఇంటింటికీ టిడిపి

ప్రజాశక్తి - బాపట్ల

వైసీపీ అరాచక పాలనకు ప్రజలు స్వస్థపలికి రోజులు దగ్గరపడ్డాయని టిడిపి ఇన్చార్జి వేగేశన నరేంద్ర వర్మ అన్నారు. పట్టణంలోని 2వ వార్డు రామకృష్ణాపురంలో ప్రతి ఇంటికి టిడిపిని చేరువ చేయడమే లక్ష్యంగా ఇంటింటికి టిడిపి కార్యక్రమం శుక్రవారం నిర్వహించారు. మహిళలకు చీర, సంచి అందజేశారు. రానున్న ఎన్నికల్లో ప్రజాగ్రహానికి వైసిపీ ప్రభుత్వం కొట్టుకుపోవడం ఖాయంమని అన్నరు. కార్యక్రమంలో గొలపల శ్రీనివాసరావు, ఇనగంటి గాంధీ, ఫరీద్ మస్తాన్, మానం శ్రీనివాసరావు, సందు సాంబశివరావు, విన్నకోట వీరయ్యానాయుడు, బొడ్డు గోవిందు, వడ్లమూడి వెంకటేశ్వర్లు, షాకా, సోమాల ప్రసాద్, శేషు,షేక్ షరీఫ్, పరిశా రమేష్ గౌడ్, మద్దాల ముసయ్య, పల్లం జీవన్, నాగూల్ షరీఫ్, నవనీతం, రమాదేవి, పల్లం సరోజిని, ఝాన్సీరాణి, చెన్నుపాటి హైమావతి పాల్గొన్నారు.

అమ్మనబ్రోలు వరకు బస్సు సర్వీసు

ప్రజాశక్తి - అద్దంకి

అద్దంకి నుండి బ్రాహ్మణ నిడమానూరు, నాగులుప్పలపాడు మీదగా అమ్మనబ్రోలు వరకు బస్సు సర్వీసు నడుపుతున్నట్లు డిపో మేనేజర్ తెలిపారు. అద్దంకిలో ఉదయం ఏడు గంటల 45నిమిషాలకు బస్సు బయలుదేరుతుందని తెలిపారు.

ప్రజల సమస్యలు తెలుసుకొనేందుకే 'యాత్ర'

మాట్లాడుతున్న రిటైర్డు ఐఎఎస్ విజయ్‌కుమార్

ప్రజాశక్తి - రేపల్లె

సమాజంలో అట్టడుగునున్న పేద, బడుగు, బలహీన వర్గాలను చైతన్యపరిచి వారి సమస్యలను తెలుసుకునేందుకే ఐక్యతా విజయ పథం యాత్ర చేపట్టినట్లు విశ్రాంత ఐఏఎస్ అధికారి విజయకుమార్ అన్నారు. తడ నుండి ప్రారంభమైన తన యాత్ర శుక్రవారం 74వ రోజు పట్టణానికి చేరుకుంది. డాక్టర్ బీఆర్ అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ సమాజంలో పేదరికం వివిధ రూపాల్లో ఉందన్నారు. చదువుకున్న యువత అనేకమంది నిరుద్యోగులుగా ఉన్నారని ఆవేదన వ్యక్తం చేశారు. రైతులకు సాగునీరు అందని పరిస్థితులు ఏర్పడ్డాయని అన్నారు. నిరుద్యోగులకు ఉపాధి చూపే పారిశ్రమలు మన రాష్ట్రంకు రాలేదని అన్నారు. స్వాతంత్రం వచ్చి 76ఏళ్లయినా గ్రామీణ ప్రాంతాల్లో ప్రజలు కనీసం వసతులకు కూడా నోచుకోని పరిస్థితులు ఉండటం బాధాకరమని అన్నారు. పేదల్లో ఐక్యత తెచ్చేందుకే తాను యాత్ర చేస్తున్నట్లు చెప్పారు.

కరువు కోరల్లో రాష్ట్రం

ఎంఎల్ఎ ఏలూరి

ప్రజాశక్తి - మార్టూరు రూరల్

రాష్ట్రంలో తీవ్ర కరువు ఛాయలు అలుముకున్నాయని, రూ.లక్షలు వెచ్చించిన పంటలు దక్కని దుస్థితి నెలకొంటె ప్రభుత్వం అన్నదాతలను ఆదుకునేందుకు కనీస చర్యలు చేపట్టకపోవడం శోచనీయమని టిడిపి బాపట్ల పార్లమెంట్ అధ్యక్షులు, ఎమ్మెల్యే ఏలూరి సాంబశివరావు ఆవేదన వ్యక్తం చేశారు. రాష్ట్ర వ్యాప్తంగా 470మండలాల్లో కరువు ఛాయలు కనిపిస్తున్నాయని అన్నారు. వైసీపీ ప్రభుత్వం 103మండలాలను మాత్రమే కరువు మండలాలుగా ప్రకటించిందని ధ్వజమెత్తారు. వ్యవసాయ రంగాన్ని జగన్ పూర్తిగా గాలి కొదిలేశారని అన్నారు. సాగునీటి సరఫరా విషయంలో ఈ ప్రభుత్వానికి ఎలాంటి అవగాహన లేదన్నారు. పట్టిసీమ ద్వారా సస్యశ్యామలమయ్యే ఈ ప్రాంతాన్ని వదిలేశారని మండిపడ్డారు. సరైన ప్రణాళికలతో పట్టిసీమ ద్వారా కొమ్మమూరు ఆయకట్టుకు సాగునీరు అందించవచ్చని అన్నారు. ఎస్ఆర్ఎఫ్ కింద జులైలో రాష్ట్రానికి రూ.500కోట్లు కేంద్రం ఇస్తే అందులో ఒక్క రూపాయి వ్యవసాయరంగానికి, తాగు నీటి కల్పనకు కేటాయించలేదని ఆరోపించారు. పర్చూరు, అద్దంకి, చీరాల నియోజకవర్గాలలో ప్రభుత్వ నిర్లక్ష్యం కారణంగా పంటలకు నీరు అందించే పరిస్థితి లేకపోవడంతో రైతుల పరిస్థితి అగమ్య గోచరంగా మారిందన్నారు.

తగ్గిన కుష్టు వ్యాధి కేసులు

ప్రజాశక్తి - వేటపాలెం

స్థానిక పిహెచ్సి పరిధిలో లెప్రసీ కేసులు గణనీయంగా తగ్గిట్లు చీరాల-1 డిప్యూటీ పారామెడికల్ ఆఫీసర్ మెహందీ హసన్ తెలిపారు. స్థానిక పిహెచ్‌సిని సాధారణ తనిఖీలలో భాగంగా ఆయన సందర్శించారు. 20ఏళ్ల క్రితం లెప్రసీ కేసులు రెండు, మూడు వందలు ఉండే వన్నారు. సెయింట్ ఆంటోనీ లెప్రసీ కాలనీ నందు ప్రస్తుతం 18మంది నివసిస్తున్నారని అన్నారు. సంవత్సరానికి రెండు సార్లు ఎల్సిడిసి స్పెషల్ డ్రైవ్ ఉంటుందని అన్నారు. మే, జూన్, డిసెంబర్, జనవరి నెలలో నిర్వహిస్తారని తెలిపారు. కుష్టి వ్యాధి వలన అంగవైకల్య సర్జరీ నిర్వహించి ప్రభుత్వం తరఫున రూ.8వేలు అందజేస్తారని అన్నారు. రోగికి అవసరమైన ట్రై సైకిల్, చెప్పులు కూడా అందిస్తామని అన్నారు. కార్యక్రమంలో డాక్టర్ కట్ట బాలరాజు ఉన్నారు.

టిడిపి కార్యకర్తకు నివాళి

ప్రజాశక్తి - సంతమాగులూరు

పాత మాగులూరు గ్రామంలో ఇటీవల రోడ్డు ప్రమాదంలో గాయపడి విశ్రాంతి తీసుకుంటున్న జిర్రా రాజారావును ఎమ్మెల్యే గొట్టిపాటి రవికుమార్ పరామర్శించారు. సంతమాగులూరులో రాయల శ్రీనివాసరావు, సుబ్బాయమ్మ దంపతుల కుమారుని వివాహంలో నూతన వధూవరులను ఆశీర్వదించారు. గురిజేపల్లిలో టిడిపి కార్యకర్త నూతలపాటి రామాంజనేయులు (35) గుండెపోటుతో మృతి చెందడంతో ఆయన మృతదేహానికి నివాళులర్పించారు. కార్యక్రమంలో వాసురెడ్డి, అయినాల శ్రీనివాసరావు, పెరుమాళ్ళ వీరయ్య, గాబ్రియేలు, మాదాల సుబ్బారావు, ధూపాటి ఏసోబు, కొనికి శ్రీనివాసరావు పాల్గొన్నారు.

కుట్టు మిషన్లు అందజేస్తున్న రోటరీ, తానా ప్రతినిధులు

కుట్టుమిషన్లు పంపిణీ

ప్రజాశక్తి - పర్చూరు

రోటరీ క్లబ్, తానా ఫౌండేషన్ (యుఎస్ఏ) సంయుక్తంగా నిర్వహించిన కార్యక్రమంలో స్థానిక భవనం వీరారెడ్డి రోటరీ భవనం నందు పెదనందిపాడు రోటరీ క్లబ్‌కు ఆరు కుట్టు మిషన్లు అందచేశారు. తానా కోశాధికారి కొల్లా అశోక్ బాబు ఆర్థిక సహాయం అందచేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రోటరీ క్లబ్‌తో కలిసి సేవా కార్యక్రమాలు చేయడం సంతోషంగా ఉందని అన్నారు. భవిష్యత్తులో మరిన్ని సేవలకు తానా తరుపున చేయూత అందిస్తామని తెలిపారు. పెదనందిపాడు క్లబ్ అద్యక్ష, కార్యదర్శులు వై కోదండ రామిరెడ్డి, వై రమణ, పూర్వపు అధ్యక్షుడు పోపూరి లక్ష్మీనారాయణ మాట్లాడారు. కార్యక్రమంలో క్లబ్ అధ్యక్ష, కార్యదర్శులు నాగభైరు శ్రీనివాసరావు, పంబి సదానందరెడ్డి, కోట హరిబాబు, గడ్డిపాటి శ్రీనివాసరావు, కోట శ్రీనివాసరావు, దూళిపల్లి సత్యం, దండా శ్రీనివాసరావు, పోలిశెట్టి చంద్రం, పాబోలు వెంకన్న, కోడూరు సుబ్రహ్మణ్యచారి, కోమటి ఆంజనే యులు, కారుమూడి సుబ్బారెడ్డి, రావి సత్యనారాయణ పాల్గొన్నారు.

సమావేశంలో మాట్లాడుతున్న ఎంఇఎఫ్ రమేష్‌మాదిగ

చలో హైదరాబాద్‌కు తరలిరండి

ప్రజాశక్తి - పంగులూరు

ఎస్‌సి వర్గీకరణకు చట్టబద్దత కల్పించాలని కోరుతూ ఈనెల 11న ఎంఆర్‌పిఎస్ చేపట్టిన చలో హైదరాబాద్ కార్యక్రమాన్ని జయప్రదం చేయాలని ఎంఇఎఫ్ జిల్లా అధ్యక్షులు రమేష్ మాదిగ కోరారు. స్థానికంగా శుక్రవారం జరిగిన ఎమ్మార్పీఎస్ మండల సమావేశంలో ఆయన మాట్లాడారు. ఎంఆర్‌పిఎస్ చేపట్టిన ఎస్‌సి వర్గీకరణ కోసం కార్యకర్తలు నిరంతరం పోరాడాలని కోరారు. 11న జరిగే చలో హైదరాబాద్ కార్యక్రమాన్ని జయప్రదం చేయాలని కోరారు. ఎమ్మార్పీఎస్ కోశాధికారి పాలపర్తి అశోక్ బాబు ఆధ్వర్యంలో జరిగిన కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ నాయకులు పాలపర్తి సురేష్ (బ్యాంకు), సంధిపోగు రంగయ్య, గోగుమళ్ళ రాజేష్, నూనె నాగభూషణం, పాలపర్తి ప్రతాప్, జనరాజుపల్లి దినకర్, దాసరి తిరుపాలు, అట్లూరి లాజరు పాల్గొన్నారు.

ఏడాది పూర్తి చేసుకున్న బాపట్ల అన్న క్యాంటిన్

'అన్నా క్యాంటీన్'కు ఏడాది..

ప్రజాశక్తి - బాపట్ల

టిడిపి ఇన్చార్జి నరేంద్రవర్మ ఆధ్వర్యంలో స్థానిక టిడిపి కార్యాలయం వద్ద ప్రారంభించిన అన్న క్యాంటీన్ ఏడాది పూర్తి చేసుకుంది. ఎన్‌టిఆర్ శత జయంతి ఉత్సవాల్లో భాగంగా టిడిపి పిలుపు మేరకు పేద ప్రజల ఆకలి తీర్చాలన్న సంకల్పంతో నరేంద్ర వర్మ ఆధ్వర్యంలో ప్రారంభించిన అన్న క్యాంటీన్ శుక్రవారంతో ఏడాది (365) నిండింది. దాతల సహకారం, నరేంద్ర వర్మ సౌజన్యంతో ప్రతిరోజూ 300మందికి పైచిలుకు నిరుపేదలకు అన్న వితరణ చేశారు. అన్న క్యాంటీన్‌కు సహకరిస్తున్న ప్రతి ఒక్కరికి నరేంద్ర వర్మ కృతజ్ఞతలు తెలిపారు.

5న దాచూరి మెడికల్ క్యాంపు

కన్వీనర్ మాదాల వెంకటరావు

ప్రజాశక్తి-ఒంగోలు కలెక్టరేట్

బిపి, షుగర్, ఫిట్స్, పక్షవాతం రోగులకు గత 8 సంవత్సరాలుగా ప్రతి రెండు నెలలకు ఒకసారి నడుపుతున్న దాచూరి రామిరెడ్డి విజ్ఞాన కేంద్రం రెగ్యులర్ మెడికల్ క్యాంపు ఒంగోలు డిఆర్ఆర్ మున్సిపల్ హైస్కూలలో ఈనెల 5న ఉదయం ఐదు గంటల నుంచి జరుగుతుందని మెడికల్ క్యాంపు కన్వీనర్ మాదాల వెంకటరావు తెలియజేశారు. రెగ్యులర్‌గా జరుగుతున్న ఈ మెడికల్ క్యాంపులో ప్రముఖ వైద్య నిపుణులు డాక్టర్ గోపాళం శివన్నారాయణ, డాక్టర్ బి.హరిబాబు, డాక్టర్ ఎల్.జాన్ రిచర్డ్స్, డాక్టర్ చాపల వంశీకృష్ణ, డాక్టర్ ఎస్.ధీరజ్ బాబు, డాక్టర్ సందీప్ ప్రకాష్, డాక్టర్ పి.చైతన్య, డాక్టర్ ఎం.శరత్, డాక్టర్ ఎం.రవితేజ పాల్గొని వైద్య సేవలు అందిస్తారని తెలిపారు. పాత, కొత్త పేషెంట్లు ఒకరోజు ముందు బి.పి. షుగర్ పరీక్షలు చేయించుకొని రిపోర్టులతో క్యాంపుకు రావాలన్నారు. 2 నెలలకు సరిపడా మందులు రూ.200కే ఇస్తామన్నారు. ప్రజలు ఈ అవకాశాన్ని విరివిగా ఉపయోగించుకొని వైద్య సేవలు పొందాలని కోరారు. మరిన్ని వివరాలకు దాచూరి రామిరెడ్డి విజ్ఞాన కేంద్రం మెడికల్ క్యాంపు జిల్లా నిర్వహణ కమిటీ, ఒంగోలు సెల్ 9490300076, 9490324140, 8985144140 నెంబర్లను సంప్రదించాలని కోరారు.

టెక్నాలజీతో మేలుజాతి గేదెలను పొందాలి

పశుసంవర్ధక శాఖ జేడీ బేబీరాణి

ప్రజాశక్తి-దర్శి

ఒంగోలు జాతి పశువులకు పిండాన్ని ట్రాన్స్‌ఫర్ చేసి దానికి సంబంధించిన టెక్నాలజీని పశువులకు ప్రవేశపెట్టి వాటి ద్వారా మేలైన జాతిని పొందాలని జిల్లా పశుసంవర్ధక శాఖ జేడీ డాక్టర్ బేబీరాణి అన్నారు. శుక్రవారం మండలంలోని తూర్పుచౌటపాలెం గ్రామంలో మారం సుబ్బారెడ్డి అనే రైతు ఏప్రిల్ 1వ తేదీన ఒంగోలు జాతికి చెందిన పిండాన్ని ట్రాన్స్‌ఫర్ చేయగా దానికి సంబంధించిన ఆవు సూడి కావడంతో రైతుకు రూ.2,500 విలువ గల పశుదాణాను శుక్రవారం అందించారు. ప్రతి ఒక్కరూ ఒంగోలు జాతి మేలైన రకాన్ని ఉపయోగించుకుని పశుఉత్పత్తికి తోడ్పడాలని అన్నారు. కార్యక్రమంలో డీఎల్‌డీఏ చైర్మన్ కోసూరి రాధ, ఈవో డీఎల్‌డీఏ డాక్టర్ కాలేషా, దర్శి ఏడీ పురుషోత్తమరాజు, సిబ్బంది పాల్గొన్నారు.

పశుదాణా అందజేస్తున్న జేడీ బేబీరాణి

బకాయిలపై ప్రత్యేక దృష్టి: పీడీ

ప్రజాశక్తి-కొనకనమిట్ల

స్వయం సహాయక గ్రూపు సభ్యుల బకాయిలపై ప్రత్యేక దృష్టి సారించాలని జిల్లా డిఆర్‌డిఏ పీడీ తేళ్ల రవికుమార్ అన్నారు. శుక్రవారం స్థానిక ఇందిరా క్రాంతి పథం కార్యాలయంలో పథం సిబ్బందికి రివ్యూ సమావేశం నిర్వహించారు. ఆయన మాట్లాడుతూ స్వయం సహాయక గ్రూపు సభ్యులు తీసుకున్న రుణాలు సకాలంలో చెల్లించేలా చూడాల్సిన బాధ్యత మీపై ఉందన్నారు. కార్యక్రమంలో ఏరియా కో-ఆర్డినేటర్ సుధాకర్, ఏపిఎం గోపాలకృష్ణారెడ్డి పాల్గొన్నారు.

సమస్యల పరిష్కారం కోసమే 'ప్రజా రక్షణభేరి'

సిపిఎం రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు డి.రమాదేవి

ప్రజాశక్తి-రేపల్లె

ప్రజాసమస్యల పరిష్కారమే లక్ష్యంగా సిపిఎం ప్రజారక్షణ భేరి నిర్వహిస్తోందని పార్టీ రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు డి.రమాదేవి తెలిపారు. సిపిఎం ప్రజారక్షణ భేరిలో భాగంగా రేపల్లె పట్టణంలో నివాస ప్రాంతాల్లో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ప్రజావ్యతిరేక విధానాలపై ప్రచారం సిపిఎం నాయకులు శుక్రవారం ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా రమాదేవి మాట్లాడుతూ రాష్ట్రంలో ఎన్నికల వాతావరణంలో ప్రధాన రాజకీయ పార్టీలు ప్రజాసమస్యలను గాలికొదిలేసి, ఒకరిపై ఒకరు విమర్శలు చేసుకుంటున్నారని తెలిపారు. అందుకే సిపిఎం ఆధ్వర్యంలో ప్రజాసమస్యలను రాజకీయ ఎజెండాపైకి తీసుకువచ్చేందుకు ప్రజా ప్రణాళికను విడుదల చేసి ప్రచారం నిర్వహిస్తున్నామన్నారు. కేంద్రంలో బిజెపి అనుసరిస్తున్న ప్రజావ్యతిరేక విధానాలకు రాష్ట్రంలోని అధికార పార్టీ వంతపాడటం ప్రజలపై భారాలు మోగుతున్నాయని విమర్శించారు. పట్టణ సంస్కరణల పేరిట చెత్త పన్ను, ఆస్తి పన్ను పెంపు తదితర రూపాలలో భారాలు మోపిందని, అలాగే ఇంధన సర్దుబాటు చార్జీలు, ట్రూఅప్ చార్జీల పేరుతో అదనపు విద్యుత్‌భారాలు మోపుతున్నారని విమర్శించారు. రాష్ట్రానికి తీవ్ర అన్యాయం బిజెపి చేసినప్పటికీ వైసిపి, తెలుగుదేశం, జనసేన పార్టీలు బిజెపితో అంట కాగుతున్నాయని విమర్శించారు. ఈ విధానాలను ప్రజల్లోకి తీసుకెళ్లి ప్రచారం చేస్తూ,ప్రజా సమస్యలను ఎజెండాపైకి తీసుకువచ్చేందుకు సిపిఎం రాష్ట్రవ్యాప్తంగా ప్రజా రక్షణ భేరి నిర్వహిస్తుందని పేర్కొన్నారు. నవంబర్15న విజయవాడలో జరిగే భారీ బహిరంగసభలో ప్రజలు పెద్ద ఎత్తున పాల్గొని జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు. సిపిఎం రేపల్లె పట్టణ కార్యదర్శి సిహెచ్. మణిలాల్ మాట్లాడుతూ ప్రజారక్షణభేరి ప్రజా సమస్యల పరిష్కారమే లక్ష్యంగా నిర్వహించడం జరుగుతుంది. రేపల్లె పట్టణంలో స్థానికంగా అనేక సమస్యలు ఉన్నప్పటికీ అధికారులకు పట్టడం లేదన్నారు. ప్రజల కనీస అవసరాలయిన మంచినీళ్లు, డ్రైనేజీ, దోమలను నివారించడంలో పూర్తిగా విఫలమయ్యారని తెలిపారు. ఎటువంటి ప్రజాభిప్రాయం సేకరణ లేకుండా మున్సిపల్ పన్నులు పెద్దఎత్తున పెంచారని చెప్పారు. పట్టణంలో ప్రజాసమస్యలు పరిష్కరించకుండా అభివద్ధి పేరుతో గొప్పలు చెప్పుకుంటూ కాలం గడుపుతున్నారని విమర్శించారు. 15, 17, 18, 20, 21 వార్డుల్లో జరిగిన ప్రచారంలో సిపిఎం నాయకులు కె.ఆశీర్వాదం, వై.కిషోర్, కెవి.లక్ష్మణ రావు, కె.గోపి, వి.మావో, కె.రమేష్, జె.ధర్మ రాజు, డి.శ్రీనివాసరావు, అగస్టీన్, వెంకట్రావు, నవ్య, నాంచారమ్మ పాల్గొన్నారు.

మాట్లాడుతున్న సిపిఎం రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు డి.రమాదేవి

విద్యాసంస్థల బంద్‌ను జయప్రదం చేయండి

ఎస్ఎఫ్ఐ పిలుపు

ప్రజాశక్తి-బాపట్ల రూరల్

విశాఖ ఉక్కు ప్రైవేటీకరణ ఆపాలని, కడపలో ప్రభుత్వమే ఉక్కు పరిశ్రమ ఏర్పాటు చేయాలనే నినాదంతో ఈ నెల ఎనిమిదిన విద్యాసంస్థల బంద్ నిర్వహిస్తున్నట్లు ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి ఎం.కిరణ్ తెలిపారు. స్థానిక పొన్నూరులోని యు.టి.ఎఫ్ కార్యాలయంలో బంద్ పోస్టర్ విడుదల చేశారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం విశాఖ ఉక్కు పరిశ్రమను ప్రైవేటీకరణ చేస్తానని ప్రకటించిన నాటి నుండి కార్మికులు దీక్షలు చేస్తున్నారన్నారు. ఆ దీక్షలు నవంబర్ ఎనిమిది నాటికి 1000 రోజులు పూర్తి చేసుకున్న సందర్భంగా విద్యాసంస్థల బంద్‌కు పిలుపునివ్వడం జరిగిందన్నారు. బంద్‌లో విద్యార్థులు, కళాశాల, స్కూల్ యాజమాన్యాలు పాల్గొని, బంద్‌ను విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ జిల్లా ఉపాధ్యక్షులు ఎస్కే సమీర్, పొన్నూరు పట్టణ అధ్యక్ష, కార్యదర్శులు జమీర్, జావిద్, ఎస్ఎఫ్ఐ నాయకులు పవన్, భాషి, సమీర్, అబ్దుల్, షాహిల్, నాని, హర్ష, వెంకట్‌రెడ్డి పాల్గొన్నారు.

పోస్టర్ ఆవిష్కరిస్తున్న ఎస్ఎఫ్ఐ నాయకులు

కృష్ణా జలాల కోసం సమైక్య పోరాటం

- కరువు సీమను కాటేస్తున్న కేంద్రం
- ఈ నెల 14 ,15వ తేదీలలో విజయవాడలో నిరసన దీక్షలు.
- జిల్లా రైతు సదస్సులో సిపిఐ రాష్ట్ర కార్యదర్శి రామకృష్ణ వెల్లడి



మాట్లాడుతన్న సిపిఐ రాష్ట్ర కార్యదర్శి రామకృష్ణ

ప్రజాశక్తి-మార్కాపురం

కృష్ణా జలాల పున్ణపంపిణీపై కేవలం రాజకీయ కుట్రతో కేంద్ర ప్రభుత్వం గెజిట్ నోటిఫికేషన్ విడుదల చేసిందని, ఇదే అమలయితే ఆంధ్ర రాష్ట్రం ఎడారి ప్రాంతంగా మారబోతుందని, కావున ఈ గెజిట్‌కు వ్యతిరేకంగా పెద్ద ఎత్తున ఐక్యంగా ఉద్యమించాలని సిపిఐ రాష్ట్ర కార్యదర్శి కె.రామకష్ణ ప్రజలకు పిలుపునిచ్చారు. 'కృష్ణా జలాల పంపిణీపై మోడీ ప్రభుత్వం విడుదల చేసిన బ్రిజేష్‌కుమార్ ట్రిబ్యునల్ వల్ల సాగునీటి ప్రాజెక్టుల భవిష్యత్తు' అనే అంశంపై సిపిఐ ఆధ్వర్యంలో శుక్రవారం జిల్లాస్థాయి సదస్సు స్థానిక పూల సుబ్బయ్య శాంతిభవన్‌లో సిపిఐ నియోజకవర్గ కార్యదర్శి నాసరయ్య అధ్యక్షతన జరిగింది. ముఖ్య అతిథిగా రామకృష్ణ మాట్లాడుతూ నిత్యం కరువు కాటకాలతో సతమతమవుతున్న పశ్చిమ ప్రకాశానికి ఆశాజ్యోతి అయిన పూల సుబ్బయ్య వెలుగొండ ప్రాజెక్టు భవిష్యత్తు ప్రశ్నార్థకంగా మారబోతుందని ఆందోళన వ్యక్తం చేశారు. మోడీ ప్రభుత్వం కేవలం తెలంగాణ రాష్ట్రంలో జరగబోయే ఎన్నికలను దృష్టిలో ఉంచుకొని, రాజకీయ లబ్ధి కోసం గెజిట్ నోటిఫికేషన్ జారీ చేసిందని విమర్శించారు. ఈ గెజిట్ నోటిఫికేషన్ వలన ఒక్క వెలుగొండ ప్రాజెక్టు మాత్రమే గాక పోతిరెడ్డిపాడు హెడ్ రెగ్యులేటరీ, నాగార్జునసాగర్ అయుకట్టు ప్రాంతమంతా నిరుపయోగంగా, బీడు భూములుగా మారనున్నాయని చెప్పారు. కాంగ్రెస్ పార్టీ మీడియా సెల్ రాష్ట్ర అధ్యక్షులు ఎన్ తులసి రెడ్డి మాట్లాడుతూ మోడీ మోసపూరిత విధానాల వల్ల, ముఖ్యమంత్రి జగన్ అసమర్ధ పాలన ఫలితంగా రాష్ట్రం తీవ్రంగా నష్టపోయిందని విమర్శించారు. రాయలసీమ సాగునీటి ప్రాజెక్టుల రంగ నిపుణులు బి.దశరథరామిరెడ్డి మాట్లాడుతూ రాయలసీమలో అంతర్భాగంగా ఉన్న ప్రకాశం అనాదిగా కరువుతో తల్లడిల్లిపోతోందన్నారు. నదుల్లో ఉన్న నీటిని ఉపయోగించుకోకపోవడంతో నీరు సముద్రంలోకి వధాగా పోతోందన్నారు. కష్ణా జలాల కోసం పెద్ద ఎత్తున ఉద్యమించాలని పిలుపునిచ్చారు.

సిపిఎం జిల్లా కార్యదర్శి సయ్యద్ హనీఫ్ మాట్లాడుతూ ప్రజా సమస్యలపై ఉభయ కమ్యూనిస్టు పార్టీలు పెద్ద ఎత్తున పోరాటాలు చేయాలని పిలుపునిచ్చారు. టిడిపి మాజీ ఎమ్మెల్యే కందుల నారాయణరెడ్డి మాట్లాడుతూ గత ఏడు దశాబ్దాలుగా పశ్చిమ ప్రకాశం వివక్షతకు గురవుతూనే ఉందని ఆందోళన వ్యక్తం చేశారు. అధికారంలోకి వస్తే సంవత్సర కాలంలో వెలుగొండ ప్రాజెక్టును పూర్తి చేస్తానని చెప్పిన ముఖ్యమంత్రి జగన్ అధికారంలోకి వచ్చిన తర్వాత పూర్తిగా మర్చిపోయారని విమర్శించారు. రైతు సంఘం నాయకులు, ఓబుల్‌రెడ్డి మల్టీ సూపర్ స్పెషాలిటీ హాస్పిటల్ అధినేత కందుల గౌతమ్‌రెడ్డి మాట్లాడుతూ వెలిగొండ ప్రాజెక్టు పూర్తయితే 4 లక్షలా 32 వేల ఎకరాలకు సాగునీరు, 16 లక్షల మందికి డ్రింకింగ్ వాటర్ అందుతుందని అన్నారు. రైతు సమస్యలపై ఎవరైతే నిజాయితీగా పని చేస్తారో వారిని మాత్రమే ఎన్నికల్లో గెలిపించుకోవాలని ఆయన ప్రజలకు పిలుపునిచ్చారు. సమావేశంలో సిపిఐ రాష్ట్ర సహాయ కార్యదర్శి ముప్పాళ్ళ నాగేశ్వరరావు, పార్టీ రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు గుజ్జుల ఈశ్వరయ్య, సిపిఐ జిల్లా కార్యదర్శి ఎంఎల్ నారాయణ, రైతు సంఘం జిల్లా అధ్యక్షులు డి .శ్రీనివాస్, రైతు సంఘాల కమిటీ జిల్లా కన్వీనర్ చుండూరి రంగారావు, లోక్‌సత్తా పార్టీ జిల్లా అధ్యక్షులు చంద్రశేఖర్, సిపిఐ ఎంఎల్ న్యూ డెమోక్రసీ రాష్ట్ర సహాయ కార్యదర్శి చిట్టిపాటి వెంకటేశ్వర్లు, పిసిసి రాష్ట్ర అధికార ప్రతినిధి ఎస్కే సైదా, నియోజకవర్గ కాంగ్రెస్ సమన్వయ కమిటీ సభ్యులు జావీద్ అన్వర్, ఏఐటీయూసీ జిల్లా కార్యదర్శి ఖాసిం పాల్గొన్నారు.

● ప్రమాదమని తెలిసినా..

చీమకుర్తి-ఒంగోలు రహదారిలో నిత్యం గ్రానైట్ రాయి లోడ్‌తో వెళ్లే లారీలు సరైన భద్రతా ప్రమాణాలు పాటించకుండా వెళుతూ.. ప్రమాదాలకు కారణమవుతున్నాయి. శుక్రవారం అదే రూట్‌లో ఓ లారీలో గ్రానైట్ రాళ్లని అధిక బరువుతో పాటు ఎక్కువ పొడవున్న రాళ్లను కూడా తీసుకెళ్లారు. ఈ రాళ్లు లారీ వెడల్పు కంటే ఎక్కువ సైజులో ఉండటంతో.. అటు వెళ్లే వాహనచోదకులు భయాందోళనకు గురయ్యారు.

- ప్రజాశక్తి, ఒంగోలు